మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్,

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

విలేకరులు కావలెను
శ్రీచక్ర
ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని జిల్లాలు, తాలుకా, మండలాల్లో శ్రీచక్ర తెలుగు దినపత్రికలో SREECHAKRA NewsTV లో వార్తల సేకరణకు విలేకరులు కావలెను.
జర్నలిస్టుగా రాణించాలనుకునేవారికి అవకాశం..
ఆసక్తి గల వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
మీ..
డాక్టర్ హరినాథరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్
9848334101
8333000509

సంపుటి 10 | సంచిక 130 | కర్నూలు | శుక్రవారం జూన్ 06, 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

# వచ్చే నాలుగేళ్లలో ఐదు కోట్ల మొక్కలు నాటడం లక్ష్యం

పర్యావరణ పరిరక్షణలో ఎపిని అగ్రగామిగా నిలబెడతాం
వచ్చే ఏడాదికల్లా ప్లాస్టిక్ వినియోగం లేకుండా చేస్తాం
వ్యర్థాలతో విద్యుత్ ఉత్పత్తికి ప్రాధాన్యం ఇస్తాం
రాఖీ రోజున అన్నల నక్షత్రానికి అనుగుణంగా విత్తనాల పంపిణీ
వనజీవి రామయ్య స్ఫూర్తిని మువలేము
పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో చంద్రబాబు
పవన్ కళ్యాణ్‌తో కలసి మొక్కలు నాటిని బాబు



అమరావతి,జూన్5(శ్రీచక్ర) వచ్చే నాలుగేళ్లలో ఐదు కోట్ల మొక్కలు నాటడం లక్ష్యంగా పెట్టుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. రాజధాని అమరావతి పరిధిలో అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అనంతవరం గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. మొన్నటి వరకు వనజీవి రామయ్యను చూశామని.. ఆయన లేకపోయినా ఇప్పుడు నల్లమల పరిరక్షణ కోసం అంకారావు కృషి చేస్తున్నారని అన్నారు. ఈరోజు ఒక్కరోజే రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటుతున్నామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలవాలన్నారు. రాయలసీమ ప్రాంతంలో హార్టికల్చర్ బాగా అభివృద్ధి చెందుతోందని.. దీని పర్యావసానంగా ఇతర ప్రాంతాల్లో కూడా గ్రీన్ కవర్ పెరుగుతోందన్నారు. గత వైసీపీ ప్రభుత్వానికి చెట్ల వల్ల ఉపయోగం తెలియదని.. వారికి చెట్లు నరకడం తప్ప చెట్లు పెట్టడం తెలియదని విమర్శించారు. ముఖ్యమంత్రి హెలికాప్టర్‌లో వెళితే కింద రోడ్డుపై చెట్లు నరికేవారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి వస్తుంటే ఎక్కడైనా ఒక్క చెట్టు తాము నరుకుతున్నామా అని ప్రశ్నించారు. కొన్ని దేశాల్లో చెట్లు నరికితే శాశ్వతంగా జైల్లో పెడతారన్నారు. చెట్లు నరికితే మనిషిని చంపినట్టే అని కొన్ని దేశాల్లో చట్టాలు కూడా ఉన్నాయన్నారు. నాలుగు సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 37 శాతం గ్రీన్ కవర్ రావాల్సి ఉందన్నారు. జీవితంలో 10 చెట్లు కంటే ఎక్కువ పెట్టి పెంచుతున్నవారు ఉన్నారని.. అసలు చెట్లు పెంచని వారికి గాలి పీల్చే హక్కు ఎక్కడిది అని సీఎం చంద్రబాబు నిలదీశారు. అందుకే ఈ ఏడాది 5 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. రాష్ట్రంలో అడవులను 37 శాతానికి పెంచాల్సిన అవసరం ఉంది. అటవీ విస్తీర్ణం పెంచడంలో దేశానికే ఏపీ ఆదర్శంగా నిలవాలన్నారు. గ్లోబల్ వార్మింగ్ ప్రపంచానికే పెద్ద సవాల్‌గా మారింది. దీంతో వాతావరణంలో మార్పులు వస్తునా న్నయి. పద్మశ్రీ వనజీవి రామయ్య నా వద్దకు ఎప్పుడు వచ్చినా.. మొక్క తీసుకుని వచ్చేవారు. ఆయన్ను అందరం స్మరించుకోవా ల్సిన అవసరముంది. ఇవాళ 16 రకాల మొక్కలు నాటాం.



మూడేళ్ల వరకు మనం మొక్కను కాపాడితే తర్వాత అదే పెరుగుతుంది. ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం కూడా పర్యావరణ పరిరక్షణలో కీలకమైంది. స్వర్ణాంధ్ర అంటే కేవలం ఆదాయం పెంచడం మాత్రమే కాదు. ఆరోగ్యం, పర్యావరణాన్ని రక్షించుకోవడమూ అందులో భాగమే. నా మనసుకు బాగా దగ్గరగా ఉండే సబ్జెక్ట్



పర్యావరణ పరిరక్షణ అని అన్నారు. ప్లాస్టిక్ వినియోగం మనుషులకే కాదు.. జంతువులకూ ప్రమాదంగా మారింది. మనం తినే తిండి, పండించే పంటలు ప్లాస్టిక్ మయం అవుతున్నాయి. కొందరు చికెన్ వ్యర్థాలను చేపల పెంపకంలో వాడుతున్నారు. చేపలకు చికెన్ వ్యర్థాలు వేస్తే... అనారోగ్య సమస్యలు వస్తాయి.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత: పవన్



అమరావతి,జూన్5(శ్రీచక్ర) : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పర్యావరణ దినోత్సవం సందర్భంగా డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ ఎక్స్‌లో పోస్టుపెట్టారు. భవిష్యత్ తరాలకి అందించాల్సిన గొప్ప బహుమతి శుభ్రమైన పర్యావరణం.. చెట్లు నాటి పచ్చదనాన్ని పెంచుదాం.. నీటి కాలుష్యాన్ని నివారిద్దాం నీటి వనరులను కాపాడుకుందాం.. వన్యప్రాణులను రక్షించుకుందాం.. జీవవైవిధ్యాన్ని పరిరక్షిద్దాం.. పర్యావరణాన్ని ప్రేమిద్దాం.. భవిష్యత్ తరాల భద్రతకై కృషి చేద్దాం అని పిలుపునిచ్చారు.. ఇక, సుసంపన్నమైన ప్రకృతిని మన పిల్లలకు బహుమతిగా ఇద్దాం.. ఇది మన భూమి.. ఇది మన బాధ్యత అని తన ట్వీట్‌లో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు..

# గిన్నిస్ బుక్ రికార్డు సాధించేలా యోగా

జూన్ 21 విశాఖలో 5లక్షల మందితో నిర్వహణ
ముఖ్య అతిథిగా ప్రధాని మోడీ రాక
రీ సైక్లింగ్‌పై ప్రత్యేక పాలసీ తీసుకు వస్తాం: చంద్రబాబు

అమరావతి,జూన్5(శ్రీచక్ర) అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జూన్ 21వ తేదీన ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలో విశాఖపట్నంలో యోగా కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలిపారు. ఈ యోగా కార్యక్రమం గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డ్ సాధించాలని ఆకాంక్షించారు. విశాఖపట్నంలోని ఆర్కేబీచ్‌లో 5 లక్షల మందితో యోగా కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించామని తెలిపారు. 25 లక్షల మందికి యోగా సర్టిఫికెట్లు జారీ అవుతాయని ప్రకటించారు. యోగా అనేది ప్రజలందరి జీవితంలో భాగమైందని.. ప్రజలు ఆరోగ్యవంతులు కావాలని కోరుకున్నారు. ఏపీలో గ్రీన్ కవర్ పెంచటం, గ్రీన్ ఎనర్జీ సాధించటం, సర్క్యులర్ ఎకానమీ, ప్రజల ఆరోగ్యం కోసమే యోగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇదే స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ప్లాస్టిక్ కాలుష్యాన్ని నియంత్రించడమే లక్ష్యంగా పనిచేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. ప్లాస్టిక్ మానవాళికి పెనుసవాల్‌గా మారిపోయిందని తెలిపారు. ఆవులు, గేదెలు ప్లాస్టిక్ వ్యర్థాలను తింటు-న్నాయని.. ఆ పాలనే మనం తాగుతున్నామని వివరించారు. ఏనుగులు కూడా ప్లాస్టిక్ తిని అనారోగ్యం పాలవుతున్నాయని చెప్పారు ముఖ్యమంత్రి చంద్రబాబు. ప్రతీ నెలా మూడో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. ప్లాస్టిక్ వ్యర్థాలు ఎక్కడా కనిపించకుండా చేయాలన్నదే తమ లక్ష్యమని చెప్పారు. భూతాపంతో ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగాయని.. గ్లోబల్ వార్మింగ్ ప్రపంచానికి సవాల్‌గా మారిందని చెప్పుకొచ్చారు. వర్షాలు తగ్గాయి, భూగర్భజలాలు ఇంకిపోతున్నాయి, సాగునీరు తగ్గిపోతోందని అన్నారు. భూగర్భ జలాల్లో ఎ÷-లోరైడ్ పెరిగి అనారోగ్య సమస్యలు వస్తున్నాయని చెప్పారు. ప్రస్తుతం ఏపీలోని 68 నియోజకవర్గాల్లో ఉన్న నగరవనాలను 175 నియోజకవర్గాల్లోనూ ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. రీసైక్లింగ్‌పై ప్రత్యేక పాలసీ తీసుకురావాలని ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్బంగా రాజధాని అమరావతి ప్రాంతంలోని అనంతవరం గ్రామంలో ఏర్పాటు- చేసిన మొక్కలు



నాటే కార్యక్రమంలో డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్‌తోపాటు సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. రీసైక్లింగ్ అంశంలో శాఖల మధ్య సమన్వయం అవసరమని పేర్కొన్నారు.

# బీచ్ టూరిజం అభివృద్ధికి కృషి

మసూల బీచ్ ఫెస్టివల్ ద్వారా తొలి అడుగు
మంగినపూడిలో నాలుగు రోజులు ఉత్సవాలు
బీచ్ ఫెస్ట్ ప్రారంభించిన మంత్రులు

మచిలీపట్నం,జూన్5((శ్రీచక్ర) ఏపీలో బీచ్ టూరిజం అభివృద్ధికి కృషి చేస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు. మసూల బీచ్ ఫెస్టివల్ ద్వారా తొలి అడుగు వేశామని తెలిపారు. మచిలీపట్నం మంగినపూడి బీచ్‌లో ఇంత పెద్ద బీచ్ ఫెస్ట్ నిర్వహించడం గర్వంగా ఉందని తెలిపారు. దక్షిణ భారత దేశంలోనే మసూల బీచ్ ఫెస్ట్ అతి పెద్దదని అన్నారు. మసూల బీచ్ ఫెస్టివల్‌ని మంత్రి కొల్లు రవీంద్ర రాష్ట్ర పర్యాటకశాఖమంత్రి కందుల దుర్గేశ్ ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. బీచ్ ఫెస్ట్... పర్యాటకులు, జిల్లావాసులకు వినోదం, ఆహ్లాదం, అన్ని రాష్ట్రాల రుచులను అందించనుంది. విద్యా, సాంస్కృతిక కేంద్రంగా.. స్వాతంత్య్ర, రాజకీయ చైతన్యానికి కేంద్ర బిందువుగా నిలిచిన మచిలీపట్నం చరిత్రను గుర్తు చేసేలా మంగినపూడిలో నాలుగు రోజులు ఉత్సవాలు జరగనున్నాయి. ఈ నెల 5 నుంచి 8 వరకు సాంస్కృతిక, వినోద కార్యక్రమాలు, జాతీయ స్థాయిలో సి-కయాకింగ్, కనోయింగ్ బీచ్ కబడ్డీ, వాలీబాల్ పోటీ-లు నిర్వహిస్తున్నారు. 80 అడుగుల అమరావతి ఐకానిక్ టవర్, 100 అడుగుల ఎత్తులో జాతీయ పతాకం శాశ్వత నిర్మాణాలుగా ఏర్పాటు- చేశారు. కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడారు. టూరిజం అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా అడుగులు వేస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర ఉద్ఘాటించారు. 2018లో మసూల బీచ్ ఫెస్టివల్ అత్యంత ఘనంగా నిర్వహించామని.. కానీ గత వైసీపీ పాలకులు నాశనం చేశారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీచ్‌లోకి రావడానికి కూడా లేకుండా అడ్డుకున్నారని మండిపడ్డారు. గేట్ వే ఆఫ్ అమరావతిగా బందరును మార్చేందుకు ఈ ఫెస్ట్ ద్వారా అడుగులు వేశామని చెప్పారు. అమరావతిలోని అసెంబ్లీ నమూనాను ఫెస్టివల్‌కి వచ్చేవారికి కనువిందు చేసేలా ఏర్పాటు- చేశామని వెల్లడించారు. పింగళి వెంకయ్యని స్మరించుకుంటూ.. అతి పెద్ద జాతీయ జెండా ఏర్పాటు-చేసుకున్నామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. నాలుగు రోజుల పాటు-జరిగే పండుగలో అడ్వెంచర్ స్పోర్ట్స్,



పారా ÷-లగ్గైడింగ్, బీచ్ కబడ్డీ, బీచ్ వాలీబాల్‌తో సహా చాలా ఏర్పాట్లు-చేశామని అన్నారు.



# 25 కోట్లమందిని పేదరికం నుంచి బయటపడేశాం

ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఎన్‌డిఎ కృషి
ఎక్స్ వేదికగా ప్రధాని మోడీ వెల్లడి

న్యూఢిల్లీ,జూన్5(శ్రీచక్ర) : పేద ప్రజల సంక్షేమానికి ఎన్‌డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని నరేంద్ర మోదీ గురువారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో వెల్లడించారు. ప్రజలను పేదరికం నుంచి బయట పడేయటానికి, వారు స్వయంసమృద్ధి సాధించేందుకు ఎన్‌డీఏ దశాబ్ద కాలంగా సాగిన పాలనలో పలు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకొన్నట్లు తెలియచేశారు. 25 కోట్ల మందికి పైగా పేదరికం నుంచి బయట పడ్డారని పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ గౌరవంగా జీవించడానికి వీలుగా.. సమ్మిళిత, స్వయంసమృద్ధి భారత్‌ను తయారుచేసేందుకు ఎన్‌డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. తాము ప్రవేశపె ట్టిన అన్ని పథకాలు పేదల జీవితా లను మార్చాయన్నారు. జన్‌ధన్, ఆయుష్మాన్ భారత్ వంటివి ప్రజలకు ఇళ్లు, స్వచ్ఛమైన ఇంధనం, బ్యాంకింగ్, హెల్త్‌కేర్, గ్రామాల్లో మౌలిక వసతులను కల్పించాయి. జూన్ 9 నాటికి ఏడాది పూర్తి కానుంది. దీంతోఆయన 11 ఏళ్లపాటు నిరంతరా యంగా ప్రధాని పదవిలో కొనసాగినట్లవుతుంది.

# మొక్కలు నాటుదాం..పర్యావరణం కాపాడుదాం

రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలను నాటే కార్యక్రమం
పర్యావరణ సమతౌల్యతతోనే జీవన ప్రమాణాలు
ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్



విజయవాడ,జూన్5(శ్రీచక్ర) మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడుతూ, ప్రజల జీవన ప్రమాణాలు పెంచే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషిచేస్తున్నాయని వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం, వనమహోత్సవం -2025 కార్యక్రమాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో విజయవాడ రూరల్ కొత్తూరు తాడేపల్లి వద్ద నగరవనం వద్ద మంత్రి సత్యకుమార్ యాదవ్, స్థానిక శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్, జిల్లా కలెక్టర్ డా.జి లక్ష్మీశ మొక్కలను నాటారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ మొక్కలు నాటుదాం.... పర్యావరణాన్ని కాపాడుదాం... అనే వినాదంతో రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలను నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. మొక్కలను నాటి సంరక్షించడం ద్వారా పర్యావరణ సమతౌల్యత పాటు జీవన ప్రమాణాలు పెరుగుతాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో మొక్కలు నాటడం మాని చెట్లను నరికివేసేవారన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ మొక్కలు నాటడాన్ని ప్రోత్సహిస్తున్నారన్నారు. కోవిడ్ సమయంలో ఆక్సిజన్ విలువను ప్రతి ఒక్కరు గుర్తించారని అన్నారు. ఒక చెట్టు- తన జీవిత కాలంలో 50 నుండి వంద సంవత్సరాల s ఉష్ణోగ్రతను తగ్గిస్తాయన్నారు. పర్యావరణ సమతుల్యత లోపించడం వల్ల ప్రపంచవ్యాప్తంగా ప్రకృతి వైపరీత్యాలు సంభవించి వరదలు తుఫానులతో అపార నష్టాన్ని కలిగిస్తున్నాయన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు.

శ్రీచక్ర
SREECHAKRA TELUGU DAILY
శుక్రవారం జూన్ 06 2025

# సంపాదకీయం

## పర్యావరణ విధ్వంసం ఆగేదెప్పుడు?

ఏటా జూన్ 5న పర్యావరణ దినోత్సవం జరుపుకుంటున్నా.. ..ప్రయోజనాలు, విధ్వంసాల గురించి చర్చించుకుంటున్నా మార్పు మాత్రం కానరావడం లేదు. ఈ భూమి ఏమైతే మనకేంటి అన్న ధోరణిలో పాలకులు, ప్రజలు ఉన్నారు. ప్రకృతికి మనిషే ప్రథమ శత్రువుగా మారాడు. అదే మనలను విధ్వంసం చేస్తోంది. రకరకాల జబ్బులకు కారణమవుతోంది. అయినా మనలను మనం సంస్కరించుకోలేక పోతున్నాం. దుష్పరిణామాలపై మేల్కోవడం లేదు. సంస్కరించుకుని పయనించలేక పోతున్నాం. ఏటా జూన్5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ఉపన్యాసాలు ఇవ్వడం,మొక్కలు నాటడంతో పని పూర్తి చేస్తున్నారు. కానీ కార్యాచరణ కానరావడం లేదు. ప్రధానంగా ప్లాస్టిక్ భూతం కలిగిస్తున్న దుష్ఫలితాలపై చర్చించడం లేదు. ప్లాస్టిక్ మన జీవితంలో భగంగా మారింది. దానిని బయటపడేయంతో చేతులు దులుపుకుంటున్నాం. చెట్లను పూర్తిగా నరికేశాం. అసలు అడవులను పూర్తిగా నిర్మూలించాం. కొండలను పిండి చేసి వాటి మనుగడ లేకుండా చేస్తున్నాం. పశువులను కూడా బతకనీయ కుండా మనం ఆహారంగా తీసుకుంటున్నాం. అడవుల నరికివేత వల్ల జంతువులు పూర్తిగా తగ్గిపోయాయి. కొతులు గ్రామాలపై పడి ప్రజలను రక్కుతున్నాయి. పంటలను నాశనం చేస్తున్నాయి. పంటల కోసం విపరీతంగా రసాయన ఎరువులు వాడేస్తున్నాం. ఇవన్నీ మనకు క్యాన్సర్ లాంటి జబ్బులకు కారణం అవుతున్నాయి. ఇవన్నీ తెలిసీ జరుగుతున్న అతిపెద్ద పొరపాట్లు. అయినా మనకు జ్ఞానోదయం కలగడం లేదు. యూరోప్ దేశాల్లో ప్రకృతి పరిరిక్షణకు ప్రాధాన్యం ఇస్తుంటే మనం మాత్రం విధ్వంసం సృష్టిస్తున్నాం. నదులను, చెరువులును మింగేస్తున్నాం. భారీ వర్షాలుకురిసినప్పుడు ఊళ్లకు ఊళ్లు కొట్టుకు పోయాక కానీ మనకు తెలిసి రావడం లేదు. గతేడాది బుడమేరు, ఖమ్మం ఘటనలు ఇంకా మన కళ్లముందే కదలాడుతున్నాయి. ఏటా భారీ వర్షాలు కురిసినా లక్షల క్యూసెక్కుల నీరు సముద్రం పాలు కాక తప్పడంలేదు. ఉత్తరాదిలో ముఖ్యంగా అసోం తదితరరాష్ట్రాల్లో అప్పుడే వరదలు మొదలయ్యాయి. ఇప్పటికే పదుల సంఖ్యలో ప్రజలు మృత్యువాత పడ్డారు. వరదనీరు సముద్రం పాలు కాకుండా నీటిని ఒడిసి పట్టి తరవాతి కాలంలో ఉపయోగించే ప్రణాళికలు ఇంకా రూపుదిద్దుకోవడం లేదు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ తరహా ఆలోచనలు చేయక పోవడంతో ఏటా వరదల్లో ప్రజలు మునిగిపోతున్నారు. నదులు ఉప్పొంగినప్పుడు వేలాదిగ్రామాలు వరదల్లో చిక్కుకుంటున్నాయి. ఏటా కృష్ణా,గోదావరి జలాలు సముద్రం పాలు కాక తప్పడంలేదు. వరదల్లో ప్రజల కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నా పట్టించుకోలేదు. ఎపి, తెలంగాణలో పలుప్రాంతాలతో పాటు ఉత్తరాదిలో వరదలు ముంచెత్తడం ఆనవాయితీగా మారింది. బీహార్,గుజరాత్,అసోం ,కేరళ తదితర రాష్ట్రాల్లోని అనేక ప్రాంతాలు, పట్టణాలు వరదనీటిలో మునిగి పోతున్నా మేల్కోవడం లేదు. వరదలు వస్తే తక్షణ చర్యలు తీసుకునే అవకాశం లేకుండా పోయింది. నగరాలతో పాటు, సమీప ప్రాంతాల్లో ఉన్నచెరువులను కుంటలను ఆక్రమించుకున్న కారణంగా కుండపోత వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయమవుతున్నాయి. ప్రకృతి విధ్వంసం వల్ల వాతావరణ విపరీత ధోరణులు కానవస్తున్నాయి. వరదలు పంటలను, ప్రజలను నష్టాలపాల్జేస్తున్నా పట్టించుకోవడం లేదు. ప్రత్యామ్నాయ ప్రణాళికలు లేవు. దేశంలో ఒక ప్రాంతంలో కరువు, మరో ప్రాంతంలో సాధారణ స్థాయి కంటే కొన్ని రెట్ల అధిక వర్షాలు పడటం పర్యావరణ సమస్య తీవ్రతకు సంకేతం. భారీ వర్షాలు, వరదల వలన కలిగే నష్టాలు విషాదకరం. నదీ ప్రవాహాలను సమర్ధవంతంగా నియంత్రించి నీటిని ఒడిసిపట్టే బదులు పర్యావరణ నిబంధనలను ప్రభుత్వమే ఉల్లంఘించి వరదనీటి ప్రవాహాలు అదుపు తప్పేందుకు కారణభూతమవుతోంది. దీర్ఘకాలంలో పర్యావరణానికి చేటు కలిగిస్తున్న మానవ తప్పిదాలు ఊహించని ఉత్పాతాలకు కారణం కావడం మిక్కిలి ఆందోళనకరం. పర్యావరణ, సంస్కృతి, జీవ వైవిధ్యాల పరంగా ప్రాశస్త్యం కలిగిన పశ్చిమ కనుమలు రానురాను ప్రమాద భరితంగా తయారవడానికి దోపిడీతో కూడిన మానవ తప్పిదాలే కారణమని పర్యావరణవేత్తలు నెత్తీనోరూ మొత్తుకుంటున్నారు. గనుల,క్వారీల తవ్వకాలు,అడవుల విధ్వంసం, పట్టణీకరణ, అటవీ భూములను అటవేతర పనులకు మార్పు చేయడం, నదులు, నదీ ప్రవాహ ప్రాంతాలకు అడ్డంగా పక్కా నిర్మాణాల వంటివి పశ్చిమ కనుమలను విధ్వంసం చేస్తున్నాయి. కేరళ, తమిళనాడు, గోవా, కర్నాటక, మహారాష్ట్ర, గుజరాత్ పశ్చిమ కనుమల్లో భాగం. గతేడాది నాటి కేరళ మహోగ్ర వరదలతో సహా ప్రస్తుత జలవిపత్తుల వరకు అన్నీ పడమటి కనుమల్లోనే సంభవిస్తుండటాన్ని బట్టి చూస్తే పర్యావరణవేత్తల ఆందోళనలు వాస్తవిక రూపం దాల్చుతున్నాయని భావించాల్సి ఉంటుంది. 2013లో ఉత్తరాఖండ్‌ను అకస్మిక వరదలు ముంచెత్తినప్పుడు నదులపై ఇబ్బడిముబ్బడిగా నెలకొల్పిన జల విద్యుత్ ప్రాజెక్టులు నదుల ప్రవాహాన్ని ఆటంకపర్చి చుట్టుపక్కనున్న ప్రాంతాలను ముంచెత్తాయని కనుగొన్నారు. కానీ నేటికీ ఎలాంటి ప్రత్యామ్నాయ చర్యలూ చేపట్టలేదు. మళ్లీ ఎప్పుడైనా వరదలొచ్చినప్పుడు మాత్రమే అలాంటి అక్రమాలు చర్చకొస్తాయి. ప్రభుత్వాలకు ఉద్దేశపూర్వక నిర్లక్ష్యం అబ్బినందున ప్రజలకు కష్టనష్టాలు తప్పట్లేదు. మొత్తంగా వరదలకు దేశంలోని దక్షిణ, పశ్చిమ ప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. భారీ వర్షాలు, వరదల ఉధృతికి కేరళ, కర్నాటక, మహారాష్ట్ర, గుజరాత్,బీహార్‌లు జలదిగ్బంధంలో చిక్కుకుంటున్నాయి. అత్యధిక వర్షపాతం నమోదయినా నీటి సంరక్షణపై పాలకుల్లో చిత్తశుద్ధి లోపించడంతో పాటు, అమలు చేయాలన్న లక్ష్యం కానరావడం లేదు. ఇవన్నీ పర్యావరణ విధ్వంసానికి కారణంగా చూడాలి. వీటిని నిరోధించేలా మన కార్యాచరణ ఉంటే తప్ప భవిష్యత్ ఉత్పాతాలను తట్టుకోలేమని పర్యావరణవేత్తలు ఆందోళన చెందుతున్నారు.

# పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ సాధ్యం

**ప్రకృతిని ప్రేమిద్దాం –ఆరోగ్యకర సమాజాన్ని అందిద్దాం మొక్కలు నాటిన కూటమి నాయకులు, మున్సిపల్ అధికారులు**






రామచంద్రపురం, జూన్ 5 (శ్రీచక్ర) పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ సాధ్యమని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం ద్వారా ఆరోగ్యకరమైన, ఆనందకరమైన సమాజాన్ని సాధించవచ్చుని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, కమిషనర్ రాజు పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవంను పురస్కరించుకొని రామచంద్రపురం పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్థానిక 4, 23 వార్డులో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ప్రకృతికి మానవునికి అవినాభావ సంబంధం ఉందని, పర్యావరణం పాడు చేస్తే మానవ వినాశనం తప్పదని హెచ్చరించారు. నానాటికి పెరుగు తున్న జనాభా, సిమెంట్, తారురోడ్ల నిర్మాణం, పంట పొలాలను ఇళ్ల స్థలాలుగా మార్చడం తదితర వాటి వల్ల చెట్లను నరికివేసి భూతాపం పెంచుతున్నారన్నారు. మానవ వినాశనానికి గురైన పర్యావరణాన్ని, ప్రకృతిని సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ముఖ్యంగా ప్రజలు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, మొక్కలునాటి ప్రకృతిని కాపాడాలని సూచించారు. చెట్లను నరకడం, పంట పొలాలనునాశనంచేయడంవంటిచర్యలు చేయకూడదన్నారు. నేటి తరానికి, పిల్లలకు పర్యావరణం పై అవగాహన కల్పించి మొక్కలను నాటి వాటిని సంరక్షించేలా చూడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణం అందించేందుకు రామచంద్రపురం నియోజకవర్గంలో పలుచోట్ల పార్కులు ఏర్పాటు చేసి పర్యావరణం పరిరక్షించేందుకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తగు ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, మున్సిపల్ అధికారులు, కూటమి పార్టీ నాయకులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# హసన్ బాధలో సర్పంచ్ సతీష్ రావు ఆధ్వర్యంలో 3వేల మొక్కలు పంపిణీ....!

**కుటుంబానికి 5 మొక్కలు చొప్పున పంపిణీ.గ్రామంలో పర్యావరణ పరిరక్షణ పై భారీ ర్యాలీ. పర్యావరణ పరిరక్షణపై అవగాహన**










రామచంద్రపురం, జూన్ 5(శ్రీ చక్ర)అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రామచంద్రపురం మండలం హసన్ బాధ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ శనాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.సమావేశానికి విచ్చేసిన గ్రామస్థులచే సర్పంచ్ ప్రతిజ్ఞ చేయించారు.ఫారెస్ట్ డిపార్ట్మెంట్ నుంచి గ్రామానికి ప్రత్యేకంగా తెప్పించిన 3000,మొక్కలను ప్రతి కుటుంబానికి నిమ్మ, ఉసిరి జామ,సీతాఫలం,మునగ, టేకు వంటి మొక్కలను 5 చొప్పున పంపిణీ చేయటం జరిగింది.గ్రామంలో ర్యాలీ నిర్వహించి మొక్కలు నాటడం జరిగింది,అనంతరం ఉపాధి హామీ వేతనదారులతో యోగ ఉపయోగాలు పై అవగాహన కల్పించారు.ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మొక్కల పెంపకం ద్వారా పర్యావరణం పర్యవేక్షించవచ్చని ప్రతి కుటుంబం ఇంటి వద్ద చెట్ల పెంచాలని ప్రజలందరికీ పిలుపునిచ్చారు, పంచాయతీ కార్యదర్శి కాశీ రాకేష్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతి కుటుంబం తమ ఆధార్ గాని రేషన్ కార్డు గాని తీసుకువచ్చి మొక్కలు తీసుకోవచ్చని,గ్రామానికి ప్రత్యేకంగా 3000 మొక్కలు తెప్పించడానికి సర్పంచ్ చేసిన కృషిని వివరించగా సచివాలయ,పంచాయతీ, రెవిన్యూ సిబ్బంది వార్డు సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావును ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు గొళ్ళ పళ్ళపద్మరాజు,చోడిశెట్టి పాండురంగారావు,విద్యా కమిటీ ఛైర్మన్ జాన మల్లిబాబు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో మత్తు పదార్థాల సాగు, రవాణా, వినియోగాన్ని పూర్తి స్థాయిలో అరికట్టాలి: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**ప్రతి విద్యా సంస్థ లో ఈగల్ టీం లు ఏర్పాటు చేయాలి: ఎస్పీ విక్రాంత్ పాటిల్**






కర్నూలు, జూన్ 05 (శ్రీచక్ర): జిల్లాలో మత్తు పదార్థాల సాగు, రవాణా, వినియోగాన్ని పూర్తి స్థాయిలో అరికట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నార్కోటిక్స్ కో ఆర్డినేషన్ సమావేశాన్ని నిర్వహించారు. గంజాయి సాగు,రవాణా, నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల వాడకంపై సమావేశంలో చర్చించారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖలు ఈ అంశాన్ని సీరియస్ గా తీసుకుని పూర్తిస్థాయి నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.. గంజాయి సాగు రవాణాను నియంత్రించడంతోపాటు పూర్తిస్థాయిలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు ముఖ్యంగా ఎక్సైజ్, హెల్త్, మున్సిపల్ కమిషనర్ లు వారు నిర్వహించే ప్రతి కార్యక్రమంలో ఈ అంశాన్ని కూడా అజెండాగా చేర్చుకుని అవగాహన పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.. పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.. గ్రామాల్లో డ్రగ్స్ వినియోగించినా, గంజాయి సాగు చేసినట్లు తేలితే, సంబంధిత విఆర్ఓ తో పాటు సర్పంచ్ తదితర గ్రామ స్థాయి అధికారుల పై కూడా కేసులు పెట్టే అవకాశం ఉందని, అందువల్ల జాగ్రత్తగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.. డ్రగ్స్ నిర్మూలనపై ముద్రించిన పోస్టర్లను ప్రతి సచివాలయంలో ఏర్పాటు చేయించాలని ఆర్డీవో లను ఆదేశించారు. జనరల్ హాస్పిటల్ లోని ఉన్న డి అడిక్షన్ సెంటర్ కు సిబ్బంది నియామకానికి చర్యలు తీసుకోవాలని, ఇందుకు సంబంధించిన ఫైల్ రన్ చేయాలని కలెక్టర్ సంబంధిత సిబ్బందిని అధికారులను ఆదేశించారు.. డి అడిక్షన్ సెంటర్ లో టెస్టింగ్ కిట్స్ లేకపోతే వాటిని కొనుగోలు చేయాలని సూచించారు. అలాగే అన్ని పాఠశాలలు,కళాశాలలలో, యూనివర్సిటీల్లో వాల్ రైటింగ్స్ ఏర్పాటు చేయాలని, విద్యార్థులతో నిర్దేశించిన ఒక రోజు ప్రతిజ్ఞ కూడా చేయించాలని కలెక్టర్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. పంట సీజన్ మొదలైనందున గంజాయి సాగు పై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ ప్రతి విద్యా సంస్థ లో ఈగల్ టీం లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 7 ఔఖూ కేసులను గుర్తించామని, ఈ సంఖ్య తక్కువైనప్పటికీ అలర్ట్ గా ఉండాలని అధికారులను ఆదేశించారు.. విద్యా సంస్థల్లో హోర్డింగుల ఏర్పాటు, అవగాహనా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. జి జి హెచ్ లో ఉన్న డి అడిక్షన్ సెంటర్ యాక్టివ్ గా పని చేయాలని సూచించారు.. మత్తు పదార్థాలను వినియోగించిన వారిని పరీక్ష చేసేందుకు టెస్టింగ్ కిట్స్ ఏర్పాటు చేయాలని ఎస్పీ సూచించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, ఎక్సైజ్ సూపరిన్టెండెంట్ సుధీర్ కుమార్, డిఎంహెచ్వో శాంతి కళ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఆహార నాణ్యతపై రాజీ పడొద్దు నగర పాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు



కర్నూలు, జూన్ 5(శ్రీచక్ర): అన్న క్యాంటీన్‌లలో ఆహార నాణ్యతపై రాజీ పడొద్దని, ప్రతి రోజూ ప్రజలకు రుచికరమైన భోజనం అందించాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు నిర్వాహకులను ఆదేశించారు. గురువారం ఆయన కొండారెడ్డి బురుజు సమీపంలోని అన్న క్యాంటీన్‌ను అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రతి అన్న క్యాంటీన్‌కు ఒక నోడల్ అధికారిని నియమించామని, వారు ప్రతి రోజూ ఆహార నాణ్యత, పరిసరాల పరిశుభ్రతపై తనిఖీ చేస్తున్నారన్నారు. నాణ్యతలో రాజీ పడకుండా చర్యలు తీసుకోవాలని నోడల్ అధికారులను ఆదేశించామన్నారు.

## పక్కా కొలతలతో ఆస్తి పన్ను మదింపు

**ప్రతి షాపు వద్ద రెండు చెత్తకుండీలు తప్పనిసరి నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ**



కర్నూలు, జూన్ 5(శ్రీచక్ర): రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్మాణాలకు అనుగుణంగా ఆస్తి పన్ను మదింపునకు ఇంటింటి సర్వే చేపట్టి పక్కా కొలతలను తీస్తున్నామని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ అన్నారు. మంగళవారం ఆయన కొండారెడ్డి సమీపంలోని వెంకట చలపతి షాపింగ్ కాంప్లెక్స్ వద్ద ఆస్తి పన్ను మదింపు సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో ఇబ్బడిముబ్బడిగా కట్టడాలు ఉన్నాయని, నిర్మాణ విస్తీర్ణం తక్కువగా చూపించి పన్ను చెల్లించడం, పట్టణ ప్రణాళిక విభాగంలో అనుమతి లేకుండా నిర్మాణాలు ఉండటం వంటి లోపాలను సరి చేసి పన్ను మదింపు చేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 15 లోపు ప్రక్షాళన చేసి, దాదాపు రూ.15 కోట్ల ఆదాయం నగరపాలకకు సమకూరుస్తామన్నారు. అదేవిధంగా ప్రతి వాణిజ్య షాపు వద్ద రెండు చెత్తకుండీలు తప్పనిసరిగా ఉండాలని, లేనిచో సంబంధిత షాపు ట్రేడ్ లైసెన్స్ రద్దు చేస్తామని అదనపు కమిషనర్ హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్ఐలు రాజు, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.


## నూతన కార్యవర్గాన్ని అభినందించిన మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్



కర్నూలు, జూన్ 5 (శ్రీచక్ర): అలంపూర్ ఆర్యవైశ్య వాసవి నిత్యాన్న సత్రం నూతన కార్యవర్గ సభ్యులను మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ గురువారం తన కార్యాలయంలో అభినందించారు. ఆర్యవైశ్య నిత్యాన్న సత్రం నూతన కార్యవర్గ సభ్యులుగా అలంపూర్ నందు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం వారు ఆర్యవైశ్య కుల పెద్ద మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ ని ఆయన కార్యాలయంలో కలిసి ఆశీర్వాదాలు అందుకున్నారు. నూతన అధ్యక్షునిగా చిలుకూరు రమేష్, గౌరవ చైర్మన్గా సిద్ధ నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా చిలుకూరు నాగరాజు, కోశాధికారిగా ఇల్లూరు వెంకట రామయ్య శెట్టి, తదితరులతో పాటు 60 మంది సభ్యులు నూతన కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. వీరందరినీ మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అభినందించి, సత్కరించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ అలంపూర్ నిత్యాన్న సత్రం సముదాయంలో నూతనంగా కళ్యాణ మండపాన్ని నిర్మిస్తామన్నారు. నిత్యాన్న సత్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు ఇల్లూరు లక్ష్మయ్య, నాగేళ్ళరాజగోపాల్, వాయిగండ్ల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మఠంలో చిక్కబల్లాపూర్ ఎమ్మెల్యే

మంత్రాలయం , జూన్ 5, (శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థం కర్ణాటక రాష్ట్రం చిక్కబల్లాపూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే ప్రదీప్ ఈశ్వర్ తన స్నేహితుల తో కలిసి గురువారం వచ్చారు. వీరికి మఠం పీఆర్వో వ్యాసరాజ్ చార్ స్వాగతం పలికారు. ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకుని ,ప్రత్యేక పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. అనంతరం రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.



## పారిశుద్ధ్యం లోపిస్తే తనిఖీదారులదే బాధ్యత

### నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ



కర్నూలు, జూన్ 5(శ్రీచక్ర): నగరంలో ఎక్కడైనా పారిశుద్ధ్యం లోపిస్తే సంబంధిత శానిటేషన్ డివిజన్ తనిఖీదారుడిదే బాధ్యత వహించాల్సి ఉంటుందని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ అన్నారు. గురువారం ఆయన శరీన్ నగర్‌లో పారిశుద్ధ్య పనులను అకస్మిక తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు పట్టిక పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో పారిశుద్ధ్యంపై ఫిర్యాదులు రాకుండా సక్రమంగా నిర్వహించాలని, తనిఖీదారులు, కార్యదర్శులు నిత్యం క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తూ ఉండాలని సూచించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో, పురమిత్ర యాప్‌లో వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు.

## ప్రజలు కలిసి మెలిసి సోదరభావంతో మెలగాలి

### ఆదోని మత పెద్దలతో పిస్ కమిటి సమావేశం

### జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్





ఆదోని,జూన్ 5 (శ్రీచక్ర): ప్రజలు కలిసి మెలిసి సోదరభావంతో మెలగాలని, శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ లు తెలిపారు. ఈ నెల 7వతేదిన బక్రీదు పండుగ సంధర్భంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆదోని పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ సమావేశంలో గురువారం వివిధ వర్గాలకు చెందిన సామాజిక మత పెద్దలతో జిల్లా ఎస్పీ, సబ్ కలెక్టర్ లు సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ కుల మతాలకుతీతంగా పండుగలు జరుపుకుంటూ ఆదోని ప్రజలు సోదర భావంతో మెలిగి స్పూర్తిగా నిలవాలన్నారు. సోషల్ మిడియాలో వచ్చే వదంతులను , పుకార్లను ఎవరూ నమ్మకూడదని, షేర్ చేసే ముందు అందరూ ఆలోచించాలన్నారు. ఏ చిన్న సమస్య అయిన పోలీసుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలన్నారు. ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి భద్రతను పటిష్టం చేస్తామన్నారు. ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మాట్లాడుతూ పండుగల సంధర్భంగా వదంతులు, పుకార్లను నమ్మకూడదని తెలియజేయాల్సిన భాధ్యత మత పెద్దలదేనన్నారు. ఎవైనా ఆదోనికి సంబంధించిన వదంతుల ఘటనలను సోషల్ మిడియా, వాట్సాప్ గ్రూప్ లలో విడియోలను గాని, వార్తలను గాని ఎవరైనా షేర్ చేసే ముందు, పబ్లిస్ చేసే ముందు మిడియా వారు మా నోటిసుకి తీసుకువచ్చి విచారణ చేసుకొని పబ్లిస్ చేయాలన్నారు. మనోభావాలను గౌరవించుకోవాలన్నారు. పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకుంటూ అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదోని డిఎస్పీ హేమలత, మున్సిపల్ కమిషనర్ కృష్ణ, తహాశీల్దార్ శివరాముడు, ఆదోని పట్టణ సిఐలు పి. నల్లప్ప , కె. శ్రీరామ్, రామలింగమయ్య, రాజశేఖర్ రెడ్డి మత పెద్దలు , తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం:జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



ఆదోని, జూన్ 5(శ్రీచక్ర): జూన్ 5 వ తేది ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం ఆదోని డిఎస్పీ కార్యాలయంలోని పోలీసు అతిథి గృహం ముందు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మొక్కను నాటారు. వనమహోత్సవం - 2025 కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి భవిష్యత్ తరాల కోసం పర్యావరణాన్ని కాపాడదామని , పర్యావరణాన్ని కాపాడుటలో ప్రతి ఒక్కరు తోడ్పాటును అందించాలని కోరారు. ప్రాణవాయువు శాతాన్ని పెంచేందుకు, వర్షాలు పడేందుకు చెట్లు ఎంతగానో ఉపయోగపడ తాయని , పర్యావరణాన్ని పరిరక్షించడం సామాజిక బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పీ గారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదోని డిఎస్పీ హేమలత, ఆదోని పట్టణ సిఐలు పి. నల్లప్ప , కె. శ్రీరామ్, రామలింగమయ్య, రాజశేఖర్ రెడ్డి , ఎస్సైలు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని పూర్తిగా తగ్గించి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

### భవిష్యత్ తరాల కోసం పర్యావరణాన్ని కాపాడదాం :జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా










కర్నూలు, జూన్ 5 (శ్రీచక్ర): ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని పూర్తిగా తగ్గించి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పిలుపు ఇచ్చారు. గురువారం ఉదయం సునయన ఆడిటోరియంలో కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ పర్యావరణ దినోత్సవ సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతిని కాపాడుకోవలసిన అవసరం ఉందని తెలిపారు..అదే విధంగా కాలుష్యాన్ని నివారించడం, పర్యావరణ సమతుల్యతను నిర్వహించడం లక్ష్యాలుగా పర్యావరణ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. 1972 వ సంవత్సరం లో యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ తీర్మానం ప్రకారం జూన్ 5 వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవంగా ప్రకటించడం జరిగిందన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి సంవత్సరం ఒక థీమ్ ను నిర్దేశించుకుని, ఆ థీమ్ ను అమలు చేయడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా ఈ ఏడాది “ప్రపంచ వ్యాప్తంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం” అనే థీమ్ తో పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ ను పూర్తిగా నిర్మూలించాలన్న లక్ష్యంతో కృషి జరుగుతోందని, ఇందులో మనమందరం భాగస్వాములు కావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్లాస్టిక్ కాలుష్యం వల్ల పర్యావరణ పై తీవ్ర ప్రభావాన్ని చూపుతోందని, అందువల్ల ప్లాస్టిక్ ని తమ జీవన శైలి నుండి నిషేధించుకోవడం చాలా అవసరమని తెలిపారు. ప్రపంచంలోనే అత్యధికంగా భారతదేశంలో ప్లాస్టిక్ వాడకం జరుగుతోందని, 1/5 వంతు ప్లాస్టిక్ వస్తువులను దాదాపు 9.5 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వస్తువులు ఉంటున్నాయని తెలిపారు. దీనిని నివారించే చర్యలు మనం కూడా చేపట్టాలని కోరారు. సముద్రం లో వేల కోట్ల మిలియన్ టన్నుల్లో ప్లాస్టిక్ చేరిపోయిందని, అలాగే భూమి పొరల్లో కూడా చేరిపోయిందని, అందువల్ల నీటి కాలుష్యం తో పాటు భూగర్భ జలాలు కూడా తగ్గిపోతున్నాయన్నారు.. సముద్రం, భూమి కాకుండా చివరకు మన శరీరంలో కూడా ప్లాస్టిక్ చేరిపోయి వివిధ రకాల క్యాన్సర్ వ్యాధులు రావడానికి కారణం అవుతోందన్నారు..ఇది ఇలాగే కొనసాగిస్తే సహజ వనరులు పూర్తిగా దెబ్బ తినే అవకాశం ఉందని కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మనం మేల్కొనవలసిన అవసరంఉందన్నారు. కావున మనం ప్లాస్టిక్ వాడకం పూర్తిగా తగ్గించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు..ప్లాస్టిక్ కు బదులుగా పునర్వినియోగించే వస్తువులను వాడాలని సూచించారు. ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు పూర్తిగా అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పర్యావరణ సమతుల్యత కోసం విరివిగా చెట్లను పెంపకం చేయాల్సిన అవసరం ఉందన్నారు. మానవుడు పుట్టినప్పటి నుండి చనిపోయే వరకు చెట్ల అవసరం ఉంటుందని, కావున ప్రతి ఒక్కరూ బద్ధకం వీడి చెట్ల పెంపకాన్ని చేపట్టాలని కలెక్టర్ కోరారు. భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణం అందించేలా మనందరం చర్యలు తీసుకోవాలని, ఇందుకోసం కృషి చేద్దామని కలెక్టర్ పిలుపు ఇచ్చారు. కర్నూలు మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ పర్యావరణం కు ప్లాస్టిక్ వల్ల జరిగే నష్టాలను వివరిస్తూ ప్రజలు తమ ఇంటిలోని వ్యర్థాలను ఇంటి బయట కాలువల్లో వేస్తున్నారని, ఇందువల్ల నీటి ప్రవాహం ఆగిపోయి దోమలు పెరిగి, ప్రజల అనారోగ్యానికి కారణమవుతోందని తెలిపారు.. కావున ప్రజలు కాలుష్య నివారణకు తగిన సహకారం అందించాలని కోరారు..తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ కార్మికులకు అందజేయాలని కోరారు. ప్రమాదకరమైన వ్యర్థాలను విడిగా అందజేయాలని కోరారు.పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎస్ ఈ శంకర్ నాయక్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కొరకు జిల్లా యంత్రాంగం గత వారం రోజులు నుండి అనేక కార్యక్రమాలు చేపడుతూ ప్రజలకు పూర్తి అవగాహన కల్పించే చర్యలు చేపట్టామని తెలియజేశారు. పర్యావరణానికి నష్టం కలిగించే వస్తువులతో, స్లోగన్లతో విద్యార్థులు అనేక వేషధారణ లతో అవగాహన కల్పించారు. పర్యావరణం పరిరక్షణ చేయాలన్న సందేశంతో కళాజాతల ద్వారా, పాటలు, నృత్యాల ద్వారా చైతన్యం కలిగించారు.. సమావేశంలో కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్,ఎస్ ఈ పి సి బి శంకర్ నాయక్ ,పి సి బి ఈ ఈ శంకర్ రెడ్డి , మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు,డి ఆర్ డి ఏ పిడి రమణారెడ్డి, ఫ్యాక్టరీల ఇన్స్పెక్టర్ నారాయణ రెడ్డి ,జిల్లా సైన్స్ అధికారి రంగమ్మ , విద్యార్థులు , స్వచ్ఛంద సంస్థలు, పారిశ్రామిక సంస్థలు, ఎన్ సి సి సభ్యులు పాల్గొన్నారు. అంతకు ముందు పర్యావరణ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ నుండి కలెక్టరేట్ కార్యాలయం వరకు నిర్వహించిన ర్యాలీని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య ప్రారంభించి, ర్యాలీలో పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణ కు అందరూ కృషిచేయాలని జేసీ ఈ సందర్భంగా పిలుపు ఇచ్చారు..

# మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

### పర్యావరణ రక్షణ మనందరి బాధ్యత :జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా






కర్నూలు,జూన్05(శ్రీచక్ర):మొక్కలునాటుదాం,పర్యావరణాన్ని పరిరక్షించుకుందా మని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పిలుపునిచ్చారు. గురువారం కర్నూలు నగర శివార్లలోని గార్గేయపురం నగరవనంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా వానమహోత్సవం-2025 కార్యక్రమంలో భాగంగా మెక్కలు నాటి, అక్కడే ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, పత్తికొండ ఎమ్మెల్యే కె.ఈ.శ్యాంబాబు, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 1972 సంవత్సరం జూన్ 5 వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవంగా డిక్లేర్ చేసినప్పటి నుండి ప్రతి సంవత్సరం జూన్ 5 వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. పర్యావరణ పరిరక్షణ లో భాగంగా ప్రతి సంవత్సరం ఒక థీమ్ ను నిర్దేశించుకుని, ఆ థీమ్ ను అమలు చేయడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా ఈ ఏడాది “ప్రపంచ వ్యాప్తంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం'' అనే థీమ్ తో పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ప్లాస్టిక్ ను మనం మన దినచర్యలో బాగా ఉపయోగిస్తున్నామని, నియంత్రణ లేకుండా ఎక్కువగా ఉపయోగించడం వల్ల మానవ జాతికి, పర్యావరణానికి సమస్యలు ఏర్పడతున్నాయన్నారు ప్లాస్టిక్ ఉపయోగించి పడేసిన తర్వాత అది విచ్ఛిన్నం కాదని, భూమి కింద అలాగే ఉండిపోతుందన్నారు.. దీని వల్ల వర్షం పడినప్పుడు వర్షపు నీరు కింది భూమిలోకి పోదని, తద్వారా గ్రౌండ్ వాటర్ పెరగదన్నారు..ఈ విధంగా కొన్ని లక్షల మంది, కోట్ల మంది ప్లాస్టిక్ ఉపయోగించి పడేస్తూ ఉన్నారని, ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను దృష్టిలో ఉంచుకొని ప్లాస్టిక్ ను ఉపయోగించకుండా బంద్ చేయాలన్నారు.. చెట్లు లేకపోతే మానవ మనుగడ ఉండదన్నారు.. భవిష్యత్ తరాలకు కాలుష్యం లేని వాతావరణం అందించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.. అందువల్ల ప్రతి ఒక్కరూ వీలైనన్ని మొక్కలు నాటాలన్నారు.. పర్యావరణ రక్షణ మనందరి బాధ్యత అన్నారు..కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ప్లాస్టిక్ ను ఎంత తక్కువగా మనం ఉపయోగిస్తే అంత మంచిదన్నారు.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అలాగే మన జీవనశైలిని పర్యావరణాన్ని పరిరక్షించుకునే విధంగా మార్చుకోవాలని సూచించారు. మొక్కలు నాటడం వల్ల స్వచ్ఛమైన గాలి లభిస్తుందని, కాలుష్యాన్ని తగ్గించగలుగుతామని, తద్వారా సకాలంలో వర్షాలు పడి రైతులు సుభిక్షంగా ఉంటారన్నారు.. పత్తికొండ ఎంఎల్ఏ కే.ఈ.శ్యామ్ కుమార్ మాట్లాడుతూ వాతావరణం బాగుంటే ఆరోగ్యాలు బాగుంటాయన్నారు.. మన జిల్లాలో పరిశ్రమలు ఉన్నాయని, సంబంధిత పరిశ్రమలకు పొల్యూషన్ కంట్రోల్ స్ట్రిక్ట్ నార్మ్స్ తీసుకొని రావాలన్నారు.. జిల్లాలో ఉన్న ప్రతి పాఠశాలలో మొక్కలు నాటి కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా పిల్లలకు వాటి ప్రాధాన్యత తెలుస్తుందన్నారు. ప్రతి ఒక్కరు వారి వారి ఇళ్ల వద్ద చెట్లు పెంచాలని కోరారు.కార్యక్రమంలో భాగంగా పర్యావరణాన్ని పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎమ్మెల్యేలు, అధికారులు నగరవనంలో మొక్కలు నాటారు..అనంతరం చిల్డ్రన్ పార్క్ ను ప్రారంభించారు..కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్, డిఎఫ్ఓ శ్యామల, ఫ్లయింగ్ స్క్వాడ్ డిఎఫ్ఓ రవిశంకర్, కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, మెప్మా పిడి నాగశివ లీలా, టూరిజం అధికారి విజయ, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఏపిఎమ్ఐపి పిడి ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు..

## పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత.. ఎల్ ఈ జ్ఞానేశ్వర్ గౌడ్




వెల్దుర్తి జూన్ 05(శ్రీచక్ర): పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత మన అందరిదీ అని మాజీ ఎంపీపీ టిడిపి నాయకులు అన్నారు. గురువారం పర్యావరణ దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు . ఈ సందర్భంగా ఏపీఓ లక్ష్మన్న, ఈసీ పృద్వి రాజ్, ఏ కిట్టు , బిసి వెల్ఫేర్ స్కూల్ చైర్మన్ నాగ సురేంద్ర ,ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీదేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా మొక్కలు నాటారు. ప్లాస్టిక్ వాడడం నియంత్రించాలని ప్లాస్టిక్ నుంచేవచ్చేకాలుష్య వాతావరణందెబ్బతిస్తుందని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం వల్లకాలుష్యం నిరంతరించవచ్చని మొక్కలు నాటక పోతే వాతావరణం కాలుష్యం అవుతుందన్నారు. ప్రతి ఒక్కరం మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలని అన్నారు. మొక్కలు నాటితేనే ప్రతి ఒక్కరికి ఆక్సిజన్ అందుతుంద న్నారు.

## పత్తి విత్తనాలు స్వాధీనం.. -విజిలెన్స్ ఏఓ విశ్వనాథ్

మంత్రాలయం , జూన్ 5, (శ్రీచక్ర) :మంత్రాలయం మండల పరిధిలోని మాలపల్లి గ్రామంలో అనుమతులు లేకుండా నిల్వ ఉంచిన పత్తి విత్తనాలను వ్యవసాయ విజిలెన్స్ ఏఓ విశ్వనాథ్ స్వాధీనం చేసుకున్నారు. గురువారం విజిలెన్స్ ఎస్పీ చౌడేశ్వరి ఆదేశాల మేరకు మాలపల్లి గ్రామం చేరుకున్న ఆయన నాగమల్లేష్ ఇంట్లో నిల్వ ఉన్న లక్షా యాభై వేల రూపాయల విలువ గల సుమారు 165 కేజీల పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ప్రభుత్వం నుండి లైసెన్సు లేకుండా ఎలాంటి అనుమతులు లేకుండా విత్తనాల విక్రయం చేస్తున్నారు. ఈ విషయం పై వచ్చిన సమాచారం మేరకు తనిఖీలు చేశామన్నారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి జీరా గణేష్ తో కలిసి విత్తనాలను స్వాధీనం చేసుకుని పంచనామా నిర్వహించారు. పత్తి విత్తనాలను ల్యాబ్ కు పంపించిన తర్వాత రిపోర్ట్ ఆధారంగా నిర్ణయం ఉంటుందని తెలిపారు. కోటీ రూపాయల విలువ గల విత్తనాలు దొరికాయని ప్రచారం కాగా కేవలం లక్ష యాభై వేల రూపాయలు విలువ అని చెప్పడం పలు అనుమానాలకు తావిస్తోంది.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### -టీడీపీ ఇన్చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి



మంత్రాలయం , జూన్ 5, (శ్రీచక్ర) : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరి బాధ్యత అని మంత్రాలయం టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి ఎన్. రాఘవేంద్రరెడ్డి అన్నారు. గురువారం నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయం లోని ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడిఓ నూర్జహన్ అధ్వర్యంలో ఏర్పాటు ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా ఎంపిడిఓ కార్యాలయం దగ్గర మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ తమ పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటి వాటి సంరక్షణ చేపట్టాల్సిన భాధ్యత అందరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఏపిఓ భక్తవత్సల , మంత్రాలయం ఇన్చార్జి పంచాయతీ సెక్రటరీ ఇస్రాక్ భాష , టీడీపీ నాయకులు అశోక్ రెడ్డి , నరసింహ ఆచారి , రాఘవేంద్ర , పవన్ కుమార్ , అధికారులు పాల్గొన్నారు.

## అన్ బిన్ చూడగల్ సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ,యువకులకు సదవకాశం

కోట జూన్ 5 (శ్రీచక్ర) : కోట మండలం విద్యానగర్ కి చెందిన ప్రముఖ స్వచ్ఛంద సంస్థ అన్ బిన్ సువడుగల్ సంస్థ ఆధ్వర్యంలో జూన్ 7వ తేదీన విద్యానగర్ కొత్తపాలెం రోడ్డులోని శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు చెన్నై కి చెందిన ఐ మేక్యూ సొల్యూషన్స్ వారిచే జాబ్ ప్లేస్మెంట్ డ్రైవ్ జరుగుతున్నాయని అన్ బిన్ సువడగల్ సంస్థ డైరెక్టర్ భూపతి. మోహన్ సాయి తెలిపారు.ఈ నేపథ్యంలో కోట,వాకాడు,చిట్టమూరు మండలాల నిరుద్యోగ యువతి,యువకులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు.అదేవిధంగా 7 వ తేది ఉదయం 10 గంటల నుంచి 2 గంటల వరకు ఉంటుందన్నారు.ఇంటర్వ్యూ కి వచ్చే వారు రెజ్యూమ్ తో పాటు వారి సర్టిఫికెట్ లను తీసుకొని రావాలని తెలియజేశారు.

## ఉత్తమనెల్లూరు పాఠశాలలో ఆఫీస్ గది దగ్ధం...



కోట : కోట మండలం ఉత్తమ నెల్లూరు గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో వున్న ఆఫీస్ గది దగ్ధమైనట్లు ఉపాధ్యాయులు మండల విద్యాశాఖధికారి దారా. మస్తానయ్య పోలీసులకు పిర్యాదు చేశారు.ఈ సందర్బంగా వేసవి సెలవుల్లో పాఠశాలకు ఉపాధ్యాయులు తాళాలు వేసుకునివెళ్లారు. అయితే బుధవారం పాఠశాలలో నిర్వహించనున్న సంసిద్ధత కార్యక్రమంలో భాగంగా పాఠశాలలోని ఆఫీస్ గదిని తెరిచి చూడగా గది మొత్తం దగ్ధమై కనిపించింది.అందులోని ఐ ఎఫ్ పి ప్యానెల్ తోపాటు సంబంధిత వస్తువులు కూడా పూర్తిగా కాలిబుడిదై కనిపించడంతో వెంటనే మండల విద్యాశాఖాధికారికి సమాచారం అందించడంతో ఉన్నతాధికారులు సూచనల మేరకు పోలీసులకు పిర్యాదు చేశారు.ఈ సంఘటన పై విచారణ జరిపించాలని ఉపాధ్యాయులు పోలీసులను కోరారు.

## అన్ బిన్ సువడగల్ సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ,యువకులకు సదవకాశం

కోట జూన్ 5 (శ్రీ చక్ర) : కోట మండలం విద్యానగర్ కి చెందిన ప్రముఖ స్వచ్ఛంద సంస్థ అన్ బిన్ సువడుగల్ సంస్థ ఆధ్వర్యంలో జూన్ 7వ తేదీన విద్యానగర్ కొత్తపాలెం రోడ్డులోని శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు చెన్నై కి చెందిన ఐ మేక్యూ సొల్యూషన్స్ వారిచే జాబ్ ప్లేస్మెంట్ డ్రైవ్ జరుగుతున్నాయని అన్ బిన్ సువడగల్ సంస్థ డైరెక్టర్ భూపతి. మోహన్ సాయి తెలిపారు.ఈ నేపథ్యంలో కోట,వాకాడు,చిట్టమూరు మండలాల నిరుద్యోగ యువతి,యువకులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు.అదేవిధంగా 7 వ తేది ఉదయం 10 గంటల నుంచి 2 గంటల వరకు ఉంటుందన్నారు.ఇంటర్వ్యూ కి వచ్చే వారు రెజ్యూమ్ తో పాటు వారి సర్టిఫికెట్ లను తీసుకొని రావాలని తెలియజేశారు.

## "ప్రపంచ పర్యావరణ దినోత్సవం" పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ సి.నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, సంయుక్త ఆధ్వర్యంలో "వనమహోత్సవం" కార్యక్రమం




భీమవరం జూన్ 5 (శ్రీచక్ర.)ప్రపంచ పర్యావరణ దినోత్సవం" పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ సి.నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి , సంయుక్త ఆధ్వర్యంలో గురువారం వనమహోత్సవం" కార్యక్రమం. పేరిట మొక్కలు నాటడం, కాలవలు, డ్రైన్లలో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టడం జరిగింది. దీనిలో భాగంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మరియువివిధ శాఖల జిల్లా అధికారులు భీమవరం కలెక్టరేట్లో మొక్కలు నాటే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం విస్సాకోడేరు కాలువ వెంబడి ప్లాస్టిక్ వ్యర్థాలను, జెపి రోడ్ లోని అడ్డ వంతెన వద్ద కాలు గట్లపై గల ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ, స్వయంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ........ప్రతీ ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని, తద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ప్లాస్టిక్ కాలుష్యం తీవ్రమైన సమస్య అని, ఇది భూమి, నీరు, గాలిని కలుషితం చేసి ఆరోగ్యంపై ప్రభావం చూపుతోందని ఆయన హెచ్చరించారు. ప్లాస్టిక్ వ్యర్థాలను కాలువల్లో వేయడం వల్ల పర్యావరణ వ్యవస్థ దెబ్బతింటోందని చెప్పారు.ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు దూరంగా ఉండాలని, వస్త్ర సంచులు వంటి పర్యావరణహిత ఉత్పత్తులను ఉపయోగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తడి, పొడి చెత్తలను వేరు చేసి సరైన రీతిలో పారవేయాలని కోరారు.పర్యావరణ పరిరక్షణ ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని నొక్కి చెప్పారు. స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని, పర్యావరణ పరిరక్షణకు పోలీసులు కూడా సహకరిస్తారని ఆయన తెలిపారు.



# ఘనంగా కోటల పర్యావరణ దినోత్సవం,,,

### పర్యావరణ దినోత్సవం సందర్భంగా కోటలో మొక్కలు నాటే కార్యక్రమం. ప్రపంచ పర్యావరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే గూడూరు పాసిం సునీల్



కోట జూన్ 5 (శ్రీ చక్ర )ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా గురువారం గూడూరు నియోజకవర్గ పరిధిలోని కోట మండలం, చిట్టేడు లో ఉన్న ఎన్ఐఓటి ప్రాంగణంలో గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాసిం సునీల్ కుమార్ ఎన్ ఐ ఓ టి అధికారులతో కలిసి మొక్కలు నాటారు. కోటలో ఉన్న ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో నాయుడుపేట రేంజ్ అటవీ శాఖ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మొక్కలు నాటారు.వన సంరక్షణ సమితి సభ్యులకు చెక్కులు పంపిణీ చేశారు.మొక్కలు పెంచి పర్యావరణాన్ని కాపాడుతామని కార్యక్రమంలో పాల్గొన్న అధికార,తదితర సభ్యులు చేత ఎమ్మెల్యే ప్రతిజ్ఞ చేయించారు.అదేవిధంగా ఫారెస్ట్ ఆఫీసర్ గాయం.శ్రీనివాసులు తోపాటు కె వి సి ప్రెసిడెంట్ వేణు దినకర్ బాబు మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు మద్దాలి.సర్వోత్తమ రెడ్డి,నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ మైనారిటీ నాయకులు షేక్.జలీల్ అహ్మద్,చిల్లకూరు దసరధరామిరెడ్డి,ఎంపిటిసి లు మొభీన్ భాష,వాకా విజయభాస్కర్ రెడ్డి,పాదర్తి.రాధా కృష్ణా రెడ్డి, దారా.సురేష్,షంసుద్దీన్,మారంరెడ్డి శ్రీధర్ రెడ్డి,వాకాడు మండలం టిడిపి సీనియర్ నాయకుడు సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి, వాకాడు మాజీ పార్టీ మండల అధ్యక్షుడు దువ్వూరు అజిత్ కుమార్ రెడ్డి,తీగల సురేష్ బాబు,నిడుగుర్తి సర్పంచ్ మల్లాపూ.నాగరాజు,బందిలరఘురామయ్య,టిడిపి నాయకులు రవి రెడ్డి,రమేష్ ,ప్రదీప్ రెడ్డి తదితరులతో పాటు కోట,చిట్టమూరు మండలాల నాయకులు,మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# మూగజీవాలను హింసించిన, వధించిన,అక్రమంగా రవాణా చేసిన చట్టరీత్యా కఠిన చర్యలు ఉంటాయి

### జిల్లా రెవెన్యూ అధికారి మొగలి వెంకటేశ్వర్లు






భీమవరం జూన్ 5( శ్రీచక్ర ) గురువారం జిల్లా కలెక్టరేట్ వశిష్ట కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా జంతు సంక్షేమ సంఘం సమావేశం జిల్లా రెవెన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ మనుషుల మాదిరిగానే జంతువులకు కూడా ఆకలి, దప్పిక, స్పర్శ కలిగి ఉంటాయని, సహజ సిద్ధ వాతావరణంలో జీవించాలని కోరుకుంటాయన్నారు. కావున మూగ జీవాల పట్ల ప్రేమను కలిగి ఉండాలన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా ఆవులు, దూడలను వధించకూడదని, ఎవరైనా చట్ట విరుద్ధంగా పశువులను రవాణా చేసిన, వధించినా చట్ట ప్రకారంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జంతు రవాణా చట్టం 1978 ప్రకారం పశువులను రవాణా చేయాలంటే పశు సంవర్ధక శాఖ నుండి ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా పొందాలన్నారు. కేంద్ర మోటార్ వెహికల్ చట్టం 2015 ప్రకారం రవాణా శాఖ నుండి ప్రత్యేక లైసెన్స్ పొందిన వాహనములోనే పశువులను తరలించాల్సి ఉంటుందన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా పోలీస్, రెవెన్యూ, పంచాయతీరాజ్, మున్సిపల్, రవాణా శాఖలు వారి డివిజనల్, మండల స్థాయి కమిటీలను అప్రమత్తం చేసి ఆవులు, దూడలు, పెయ్యలను అక్రమంగా జంతు వధకు రవాణా కాకుండా, జంతు వద జరగకుండా చూడాలని ఆయన ఆదేశించారు. ఎవరైనా చట్టం ఉల్లంఘించిన ఎడల వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. పశువులను విచ్చలవిడిగా రోడ్లపై వదలడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, పశు యజమానులకు నోటీసు జారీ చేసి జరిమానా విధించాలన్నారు. జంతు సంరక్షణ కోసం గ్రామ, డివిజన్, జిల్లా స్థాయిలో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గోవధ నిషేధంచట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంగా పనిచేసి జిల్లాలో గోవద జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జంతు సంక్షేమ సంగం కమిటీ సభ్యులు సమావేశంలో తెలియజేసిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. తొలుత గోవధ నిషేధం చట్టం అవగాహనపై డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు, కమిటీ సభ్యుల చేతుల మీదుగా గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ కె.మురళీకృష్ణ, గ్రామ, వార్డు సచివాలయ అధికారి వై.దోసిరెడ్డి, పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు జి.సత్యనారాయణ, వాణిజ్య పన్నుల శాఖ అధికారి ఎన్.గంగాధర్ రావు, వివిధ శాఖల అధికారులు, జంతు సంక్షేమ కమిటీ సభ్యులు చెరుకువాడ రంగసాయి, ఎ.అజయ్ కుమార్, ఆర్.గణేష్, ఎన్.తిరుపతిరావు, జి.కొండరాజు, డి.మోహన్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలను ప్రోత్సహించాలి

### ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగుల నుండి సిబ్బంది సొమ్ము వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవు ప్రభుత్వ వైద్యులు సేవా భావంతో రోగులకు సేవలు అందించాలి....జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం జూన్ 5 శ్రీచక్ర. జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి వైద్యాధికారులు, ఏరియా ఆసుపత్రి డాక్టర్లు, సూపరింటెడెంట్లుతో ప్రభుత్వ ఆసుపత్రులలో గర్భిణీ స్త్రీల ప్రసవాలు, రోగులకు అందుతున్న సేవలు, మౌలిక సదుపాయాలు కల్పన, పారిశుధ్య నిర్వహణ తదితర అంశాలపై గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో గర్భిణీ స్త్రీలు కాన్పులు చేసుకునే విధంగా వారిని ప్రోత్సహించాలని, వారికి ఎప్పటికప్పుడు వైద్య సేవలు అందిస్తూ వారు తీసుకునే పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలన్నారు. గడిచిన రెండు నెలలలో ప్రభుత్వ ఆసుపత్రులలో గర్భిణీ స్త్రీల ప్రసవాల గురించి ఆసుపత్రి వారీగా సమీక్షించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు రోజువారి వచ్చే రోగుల సంఖ్య పెరగాలని, రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు. ఆస్పత్రులలో రోగులకు అందించే మందులు ముందుగానే సిద్ధం చేసుకోవాలన్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి వైద్యం అందించాలని, తప్పనిసరి పరిస్థితి అయితేనే వేరే ఆసుపత్రికి రిఫర్ చేయాలన్నారు. ప్రతి ఆసుపత్రిలో మంచినీటి సదుపాయం, టాయిలెట్స్ ఏర్పాటు, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఆసుపత్రులలో అందుబాటులో ఉన్న నిధుల నుండి రోగులకు వైద్య చికిత్స అందించేందుకు గాను అవసరమైన వైద్య పరికరాలను కొనుగోలు చేసుకోవచ్చు అన్నారు. ఆసుపత్రులకు వచ్చే రోగుల నుండి సిబ్బంది డబ్బులు వసూలు చేయరాదని, అలా వసూలు చేస్తున్నట్టు నా దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. దివ్యాంగుల కొరకు నిర్వహించే సదరం క్యాంపులలో డాక్టర్లు, సిబ్బంది ఓపికగా ఉండి శ్రద్ధతో వారికి సేవలు అందించాలన్నారు. డాక్టర్లు సమయపాలన పాటించాలని, సెలవుపై వెళ్లాలంటే ముందస్తు అనుమతి తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు అందుకున్న వైద్య సేవలు, మందుల సరఫరా, పారిశుధ్య నిర్వహణ, రోగుల నుండి సొమ్ము వసూలు వంటి అంశాలపై ఐ వి ఆర్ ఎస్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుందని, దీని ద్వారా జిల్లా ఆసుపత్రుల ప్రతిష్ట ముడిపడి ఉంటుందని కావున వైద్యాధికారులు, సిబ్బంది క్రమశిక్షణతో, సేవాభావంతో పనిచేసి జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల ఆర్థిక అభ్యున్నతికి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పి4 కార్యక్రమంలో భాగంగా జిల్లాలో మార్గదర్శకులను ఎంపిక చేసి వారికి సంబంధించిన వివరాలు వెబ్ సైట్లో పొందు పరిచి బంగారు కుటుంబాలతో అనుసంధానం చేసే ప్రక్రియను ప్రారంభించాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిస్టిక్ హాస్పిటల్స్ కోఆర్డినేటర్ డాక్టర్ వగడాల సూర్యనారాయణ, జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి సిపిఓ కంటిపూడి శ్రీనివాసరావు, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి గణపతిరావు, జిల్లా హ్యాండ్లూమ్, టెక్స్టైల్స్ అధికారి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటడంతోపాటు, పక్కృతి సమతుల్యతను కాపాడటానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### కాలుష్య కారకంగా ఉన్న ప్లాస్టిక్ నియంత్రన పై ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి:జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి





భీమవరం జూన్ 5( శ్రీచక్ర) ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా అంతట "వనం - మనం" పేరిట మొక్కలు నాటడం, కాలవలు, డ్రైన్లలో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించే కార్యక్రమాన్ని గురువారం చేపట్టడం జరిగింది. దీనిలో భాగంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు భీమవరం కలెక్టరేట్లో మొక్కలు నాటే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం విస్సాకోడేరు కాలువ వెంబడి ప్లాస్టిక్ వ్యర్థాలను, జెపి రోడ్ లోని అడ్డ వంతెన వద్ద కాలు గట్లపై ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్వయంగా పాల్గొన్నారు. ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో జరుగుచున్న కాలువల్లోని వ్యర్థాలు తొలగింపు పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించి ఇరిగేషన్ అధికారులకు పలు సూచనలు చేశారు. వ్యర్థాలు తొలగింపులో భాగంగా గట్ల పైన వేసిన మట్టిని ఒకటి, రెండు రోజుల్లో వేరే ప్రాంతానికి తరలించాలని ఆదేశించారు. భీమవరం పట్టణంలో ప్రధానంగా ఉన్న నాలుగు కాలువల్లో ఇదేవిధంగా వ్యర్థాల తొలగింపు పనులను యుద్ధ ప్రాతిపదిగిన పూర్తి చేయాలని ఆదేశించారు. కాలువ గట్ల వెంబడి కొబ్బరిబొండాల బళ్ళు ఎట్టి పరిస్థితుల్లో పెట్టడానికి వీల్లేదని, దీనిపై చర్యలు తీసుకోవాల్సిందిగా మున్సిపల్, పోలీస్ అధికారులకు సూచించారు. కాలగట్లపై కొబ్బరి బొండాలు బళ్ళు పెట్టి తాగి పడివేసిన బొండాలను కాలువల్లో వేయడం జరుగుతుందని ఇలా వేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 3.85 లక్షల మొక్కలను నాటే కార్యక్రమాన్ని నేడు ప్రారంభించినట్లు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు, స్థలాలు, రహదారులు, కాలువ గట్ల వెంబడి, పంచాయతీ స్థలాల్లో మొక్కలను నాటేందుకు సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఇందులో ప్రజలే భాగస్వాములని, ఇంటి ఆవరణలోనూ, బయట బహిరంగ ప్రదేశంలోను మొక్కలు నాటి వాతావరణ సమతుల్యతలో మార్పు తీసుకురావాలని కోరారు. అటవీ శాఖ నర్సరీ బాధ్యతలను, ఉపాధి హామీ పథకంలో మొక్కల పెంపకం చేపట్టడం జరిగిందని తెలిపారు. అటవీశాఖ పర్యవేక్షణలో జిల్లాలోని వెంకటరామన్నగూడెం, సీతారాంపురం, కొణితివాడ గ్రామాల్లో నర్సరీలను అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. వేప, మర్రి, రావి, నేరేడు వంటి చెట్ల పెంపకానికి ప్రాధాన్యత ఇస్తు న్నామని, ఈ మొక్కలు పెంపకంతో పచ్చదనం పొందడంతో పాటు కాలుష్యం తగ్గడం, ప్రాణవాయువు వృద్ధి చెందుతుందన్నారు.

# పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత

## బందనపూడి సర్పంచ్ తిరుమల వేణి పర్యావరణ పరిరక్షణపై గ్రామంలో ప్రతిజ్ఞ ఇంటింటికి మొక్కని నాటాలి





కాజులూరు, జూన్ 5 (శ్రీచక్ర)పర్యావరణ పరిరక్షణ మన ఆంధ్ర బాధ్యత అని దీనిని ప్రతి ఒక్కరు ఒక ఉద్యమంలా స్ఫూర్తితో చేపట్టి మొక్కలు నాటాలని బంధనపూడి గ్రామసర్పంచ్ దేగల తిరుమల వేణి సత్యనారాయణ గ్రామ ప్రజలకు సూచించారు . ఈ మేరకు గురువారం పర్యావరణ దినోత్సవం పురస్కరించుకునిబండనపూడి గ్రామంలో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించాము. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిరుమల వేణి సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణపై గ్రామస్తులకు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంఅని ఆమే పేర్కొన్నారు. అలాగే గ్రామంలో విరివిగా మరిన్ని చెట్లు నాటటం, శుభ్రత పాటించటం, ప్రకృతిని కాపాడటం గురించి ప్రజలకు వివరించారు .మన గ్రామం ? మన బాధ్యతపర్యావరణ పరిరక్షణ మనందరి కర్తవ్యం అనే నినాదంతో ముందుకి సాగాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు సూచించారు. అలాగే గ్రామంలో పలుచోట్ల సర్పంచ్ తిరుమలవేణి ఆధ్వర్యంలో మొక్కలు నాటించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, స్థానిక ప్రజానిధులు గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.


# విద్యుత్ సరఫరా నిలిపివేత



రామచంద్రపురం, జూన్ 5 (శ్రీచక్ర)విద్యుత్ మరమ్మత్తుల్లో భాగంగా రామచంద్రపురం ఏరియాలో పలుచోట్ల విద్యుత్ సరఫరా నిలిపివేయబడు తుందని ఎలక్ట్రికల్ ఏఈ రత్నాలరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం విషయాన్ని తెలిపారు. శుక్రవారం ఉదయం 08.00 నుండి మధ్యాహ్నం 13.00 వరకు 132 కెవి హెచ్ హెచ్ ఎస్ రామచంద్రపురం నుండి కొత్తపేట ,ముమ్మడివరం 132/33 కేవి విద్యుత్ ఉపకేంద్రము 132 కేవి డబల్ సర్క్యూట్ లో వున్న పాడై పోయిన టవర్లు తొలగించి కొత్త టవర్ ఏర్పరుచుటకు 33 /11 కేవి మరియు11 కె.వి / ఎల్టీ లైను క్రాసింగ్ వుండటము వలన రామచంద్రపురం సెక్షన్ లో 11 కె.వి ముచ్చుమిల్లి ఫీడర్ మీద శాంతినగర్ జల్లి పేట గ్యాస్ కంపెనీ ఆపోజిట్ పెద్దవంతన్న వార్డుల్లో విద్యుత్ సరఫరా కు అంతరాయం కలుగునని రత్నాల రావు తెలియజేసారు. విషయం గ్రహించి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన ఈసంధర్భంగా కోరారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం.

కాజులూరు, జూన్ 5 (శ్రీచక్ర)శుక్రవారం కాజులూరు మండల పరిధిలో పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయడం జరుగుతుందని ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎన్.ఉదయభాస్కర్ ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు. ఈమేరకు ఆయన గురువారం విషయం తెలిపారు. శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గం"ల వరకు 33/11 కేవి ఇంజరం సబ్ స్టేషన్ పరిధిలో గల 11 కేవీ కొలంక ఫీడర్ లో గల కోలంక,చలివేంద్రపాడు నామవానిపాలెం, పొలమూరుపాడు , 11కేవీ కోలంక ఇండస్ట్రీయల్ ఫీడర్ పరిధిలో గల ,కోలంక నామావానిపాలెం, ఉప్పుమిల్లి , ఏరియాల్లో ఆక్వా ,ఇండస్ట్రీయల్ సర్వీస్ లకు లైన్లు మరమ్మతులు తోపాటు ట్రీ ట్రిమ్మింగ్ సప్లై నిలిపివేస్తారని కావున విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించాలని ఏఇ ఈసంధర్భంగా కోరారు



# వనమహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

బుట్టాయిగూడెం జూన్ 5 ( శ్రీ చక్ర)ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బుట్టాయిగూడెం మండలం బుట్టాయిగూడెం జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటుచేసిన ఉద్యోగమేళాలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పాల్గొన్నారు. అనంతరం పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు మాట్లాడుతూ సహజ వనరుల సంపదను రాబోయే తరాలకు అందించాలన్నదే ప్రభుత్వ దృక్పధమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యం కావాలన్నారు. మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యతనుకూడా తీసుకోవాలని కోరారు. ఎన్డీఏ ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రజలకు మేలు జరిగేకార్యక్రమాలపై ముఖ్యంగా గిరిజన ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించుట శుభపరిణామమన్నారు. గిరిజన ప్రాంతంలో ఒకేరోజు యోగాంధ్ర అభ్యాసన, ప్రపంచ పర్యావరణ పరిరక్షణ భాగంగా వనం-మనం కార్యక్రమం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం గిరిజన ప్రజలకు ఎంతో స్ఫూర్తిని కలిగిస్తుందన్నారు. ఆకుపచ్చని ఆశయాలతోస్వచ్ఛ హరితాంధ్ర అభివృద్ధికి కలసికట్టుగా అడుగులు వేసి మంచి ఫలితాలు సాధిద్దామని అన్నారు. ప్లాసిక్ వస్తువులు,క్యారీ బ్యాగులు వాడకానికి ఫుల్ స్టాపు పెట్టి గన్ని, గుడ్డ సంచులు మాత్రమే వినియోగించి అందరికీ ఆదర్శంగా నిలుద్దామన్నారు.







పర్యావరణానికి హాని చేసే వాటిని వీడనాడి భావితరాలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పిద్దామని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. అనంతరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మొక్కలు నాటుదాం.... పర్యావరణాన్ని కాపాడదాం... అని ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రకృతిని మనం కాపాడితే అదే మనల్ని కాపాడుతుందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలని కోరారు,ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, బుట్టాయగూడెం మండల జనసేన అధ్యక్షులు మెట్ట బుచ్చిరాజు,జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి ,ఆర్డీవో యం.వి.రమణ, ఐటిడిఏ పివో కె. రాములు నాయక్, జిల్లా అటవీశాఖ అధికారి శ్రీ శుభం, డిఆర్డిఏ పిడి ఆర్.విజయ రాజు,జిల్లా ఆయుష్ అధికారి కె.రాణి, జిల్లా పర్యటన శాఖ మేనేజరు యస్. పట్టాభి రామన్, తహాశీల్దార్ సాయిరాజు, యం పి డి వో శ్రీనివాసబాబు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత

## ఎంపీడీవో రాంబాబు నేతలు, అధికారులతో ప్రతిజ్ఞ





కాజులూరు , జూన్ 5 (శ్రీచక్ర)ప్రపంచ పర్యావరణదినోత్సవం సందర్భంగా కాజులూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు గురువారం ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు సంయుక్తంగా మొక్కలునాటే కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి సత్యం, మండల పరిషత్ అధ్యక్షురాలు మాత భారతి హాజరై స్థానిక కూటమి శ్రేణులు, ప్రజా ప్రతినిధులతో కలిసి పలుచోట్ల విరివిగా మొక్కలు నాటారు .ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మన ఆందరి బాధ్యత అని ప్లాస్టిక్‌వాడకాన్ని నియంత్రించి, విరివిగా మొక్కలు నాటి వాటి సంరక్షణ చేసి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె. రాంబాబు ఈసంధర్భంగా హాజరైన ప్రతీ ఒక్కరుకీ పర్యావరణ పరిరక్షణ బాధ్యత గురించి తెలియజేసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అన్యం శ్రీరామచంద్రమూర్తి, యాళ్ళ కృష్ణారావు,యాళ్ళ వెంకటరమణ,పెంకే సాంబశివరావు,మండల విద్యాధికారి డేవిడ్ , వెంకటలక్ష్మి కాజులూరు మండలం పరిసర గ్రామాల నుండి హాజరైన ప్రజలు, ప్రజా ప్రతినిధులు, గ్రామ సచివాలయ సిబ్బంది ఉపాధి హామీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల విశ్వాసాన్ని నమ్మకాన్ని కాపాడుతాం

రాజన్న సిరిసిల్ల జూన్ 5, వేములవాడ రాజన్న కోడెల గోశాలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించారు. గోశాలను పరిశీలించి, కోడెల ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాజన్న కోడెలు అనారోగ్యంతో మరణించడం చాలా బాధాకరం. ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోడెల మృతి విషయంలో వాకబ్ చేసి రాష్ట్రస్థాయి అధికారులను పంపించడం జరిగింది. పశుసంవర్ధక శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్, ఆలయ ఈవో, సిబ్బందితో పాటు అన్ని విభాగాల అధికారులు గోవులను నిత్యం పర్యవేక్షణ చేస్తున్నారు. సీజనల్ వ్యాధులు వర్షా కాలం రావడంతో అందులో కొన్ని కోడెలకు లంపి స్కిన్ వ్యాధి వచ్చినట్లు పశు సంవర్ధక శాఖ అధికారులు చెప్పారు. 16 మంది వైద్య సిబ్బంది కోడెలను పర్యవేక్షిస్తున్నారు. వైద్యధికారులు ఇచ్చిన సూచనలు సలహాలతో గోవులకు పచ్చి గడ్డి, ఇతర బలవర్ధకమైన ఆహార పదార్థాలను అందజేయడం జరుగుతుంది. కోడెల మృతి చాలా కలిసి వేసిందని అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఇప్పటికే 18 నుండి 20 కోడెలు ఆనారోగ్యం భారీ నుండి కుదుటపడి ఆరోగ్యంగా ఉన్నాయి భక్తులు కోడె మొక్కులు చెల్లించే క్రమంలో పాలు మరవని వాటిని, చిన్న కోడెలను సమర్పించడంతో ఇబ్బంది తప్పడంలేదు. సువిశాలమైన ప్రదేశంలో గోశాల నిర్మాణం చేపడతాం. ప్రభుత్వం రంగారెడ్డి జిల్లాలోని మొయినాబాద్ లో నిర్మించే గోషాల తరహాలో వేములవాడ లో విశాలమైన గోషాల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పించారు.

# పర్యావరణ సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

## రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్.అధికారులు ,నేతలతో ప్రతిజ్ఞ. పచ్చని చెట్లతోనే మనుగుడు సాధ్యం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి







రామచంద్రపురం , జూన్ 5 ( శ్రీచక్ర)పర్యావరణాన్ని సంర క్షించుకోవలసిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరి పైన ఉందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసశెట్టి సుభాష్ పేర్కొన్నారు. ఈమేరకు గురువారం స్థానిక గురుకుల పాఠశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్స వాన్ని పురస్కరించుకొని మంత్రి సుభాష్ కోటమే నేతలతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, దాని ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడమే దీని ముఖ్య ఉద్దేశ్యమ న్నారు ప్రతి సంవత్సరం ఒక ప్రత్యేక ఇతివృత్తంతో పర్యావర ణానికి సంబం ధించిన వివిధ సమస్య లపై దృష్టి సారిస్తుంద న్నారు. ఈ ఏడాది పర్యా వరణ దినోత్సవ ఇతివృత్తనీ ప్లాస్టిక్ కాలుష్యానికి ముగింపు అంశమన్నారు. ప్రపంచవ్యా ప్తంగా అవగాహన పెంపొందిం చడానికి మరియు చర్యలను ప్రోత్సహించ డానికి ఒక ముఖ్యమైన వేదికన్నారు. మొక్కలు నాటి చెట్లు పెంపకం ద్వారా మానవాళి మనుగడ సాధ్యమని, హరితాంధ్ర ప్రదేశ్ లక్ష్య సాధనలో భాగంగా మొక్కలను నాటడమే కాకుండా వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపైనా ఉంద న్నారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు, పచ్చదనం పెంపుదలకు కట్టుబడి ఉన్నామంటూ ప్రతిజ్ఞ చేయించారు, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఇంటి నుంచే ప్రారంభం కావాలన్నారు. ప్లాస్టిక్ వినియోగానికి అందరూ దూరంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. పచ్చని చెట్టుతోనే మానవాళి మనుగడ సాధ్యమని స్పష్టంచేశారు. పచ్చద నాన్ని గణనీయంగా పెంచి హరితాంధ్రప్రదేశ్ ఆవిష్కరణకు, పర్యా వరణ పరిరక్షణకు పెద్దపీట వేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింద న్నారు. రామచంద్రపురం పురపాలక సంఘాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాలన్నారు. మొక్కలు నాటడమే కాకుండా, వాటిని సంరక్షించే బాధ్యత కూడా అందరూ తీసుకోవాల న్నారు. పచ్చదనం పెంపుదలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోం దన్నారు. మనిషికి ప్రాణావాయువు అందించడంతో పాటు పర్యావరణ సమతు ల్యతను కాపాడే చెట్ల పెంపకంపై ప్రతి ఒక్కరు దృష్టి సారించాలన్నారు భూతాపం, వాతావరణ మార్పులు, కాలుష్యం ముఖ్యంగా ప్లాస్టిక్ కాలుష్యం, అటవీ నిర్మూలన, జీవవైవిధ్య నష్టం వంటి కీలక పర్యా వరణ సమస్యలపై దృష్టి ని సారిస్తుందన్నారు పర్యావరణ సమస్యలను పరిష్కరించ డానికి ప్రభుత్వాలు, వ్యాపార సంస్థలు స్వచ్ఛంద సంస్థలు ప్రజలు కలిసి పనిచేయాలని ప్రోత్సహి స్తుందన్నారు. మొక్కలు నాటడం, వ్యర్థాలను తొలగించడం, పర్యావ రణంపై కార్యశాలలు నిర్వహించడం, ప్రచారం మరియు అవగాహన కార్యక్రమాలు. పెద్ద ఎత్తున చేపట్టారన్నారు పర్యావరణ పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకునేందుకు ప్రజలను ప్రోత్సహించడానికి పర్యా వరణ దినోత్సవం ఉద్దే శించబడిందన్నారు చెట్లే ప్రతి జీవకోటికి ప్రాణా ధారమన్నారు భవిష్యత్తు తరాలకు ఏమైనా ఇవ్వాలనుకుంటే చెట్లు నాటడం కన్నా మించిన కానుక లేదన్నారు. ప్రతిఒక్కరు రెండెసి మొక్కలు నాటాలన్నారు పర్యావరణ వాతావరణం లో స్వల్ప మార్పులు వస్తున్న నేపథ్యంలో అందరూ మొక్కలు నాటడం గానీ లేదా నీటి సంరక్షణ చూసుకోవడం చేయాలనీ. ఈ విధంగా అందరూ పర్యావరణాన్ని కాపాడాలన్నారు. ఒక మొక్కను తొలగిస్తే దానికి బదులుగా మరో నాలుగు మొక్కలు నాటాలని కోరారు. అధికారులు మొక్కలు ఆవరణలో మొక్కలు నాటి ప్రతిజ్ఞ చేశారు. ఆర్డీవో దేవర కొండ అఖిల మాట్లా డుతూ పర్యావ రణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి పాత్ర ఎంతో ముఖ్యమని, విద్యార్థులు హరిత దూతలుగా మారాలని పిలుపు నిచ్చారు. పర్యావరణ సంరక్షణలో విద్యార్థుల పాత్రను వివరించారు. విద్యార్థులకు స్థానిక పర్యావరణ సమస్యలపై స్పందించేలా ఉత్సాహం కలిగించారు. పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు పర్యావరణ అనురక్తిని నిబద్ధతగా కొనసాగించాలన్నారుకాలుష్యం కోరల నుండి జాతిని రక్షించేందుకు పర్యావరణాన్ని పరిర క్షించాలన్నారు. పర్యా వరణహితమైన జీవన శైలి అలవర్చుకుంటేనే భూగోళంపై మానవాళి జీవన మనుగడ సాధ్య మన్నారు. భూతాపంతో రుతువులు గతితప్ప డంతో జీవవైవిధ్యం దెబ్బ తినడం జరుగుతుంద న్నారు. ఫలితంగా అంతు చిక్కని వ్యాధులు మానవాళిని పడగనీడలా వెంటాడుతున్నాయ న్నారు. ప్రజలు కర్బన ఉద్గారాల విడుదలను నియంత్రించడంతోపాటు చెట్లను పెంచడం వంటి కార్యక్రమాలను విస్తృ తంగా చేపట్టాల్సిన అవసరమునీదన్నారు. ఇంధనాన్ని, నీటిని పొదుపుగా వాడుకో వాలన్నారు. ఇంధన మోటారు వాహనాల వినియోగాన్ని పర్యా వరణహితమైన వాహ నాలను వినియోగించాల న్నారు. పర్యావరణ పరిరక్షణకు అధిక ప్రాధా న్యత ఇవ్వాలన్నారు. సహజ వనరులను కొల్లగట్టడాన్ని నివారించ గలిగితేనే భవితరాలకు స్వచ్ఛమైన గాలి, నీరు అందించగలమన్నారు. ప్రధానంగా ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వినియోగాన్ని నిర్మూలించాలన్నారు. సర్పంచ్ కొత్తపల్లి అరుణ గురుకులం పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస రావుజిల్లా అటవీ శాఖ అధికారిప్రసాదరావు ఎండీపీవోపద్మజ్యోతి జై ఇ ఈశ్వరరావు డిప్యూటీ తాసిల్దార్ మాధురి తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ న్యూస్

## ఆ ఐదుగురు ఔట్.. పంజాబ్ కింగ్స్ వదిలేసే ఆటగాళ్ల జాబితా ఇదే!



ఐపీఎల్ 2025 సీజన్‌లో పంజాబ్ కింగ్స్ రన్నరప్‌గా నిలిచింది. అసాధారణ ప్రదర్శనతో 11 ఏళ్ల తర్వాత ఫైనల్ చేరిన పంజాబ్ కింగ్స్ తృటిలో టైటిల్‌ను చేజార్చుకుంది. ఆర్‌సీబీతో జరిగిన ఫైనల్లో 6 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఫైనల్లో ఓడినా.. ఈ సీజన్‌లో పంజాబ్ కింగ్స్ అసాధారణ ప్రదర్శన కనబర్చింది. 14 మ్యాచ్‌ల్లో 9 విజయాలు, ఓ మ్యాచ్ రద్దుతో 19 పాయింట్స్ సాధించి టేబుల్ టాపర్‌గా నిలిచింది.11 ఏళ్ల తర్వాత పంజాబ్ ప్లే ఆఫ్స్ చేరడంతో పాటు టేబుల్ టాపర్‌గా నిలవడం, ఫైనల్ చేరడం ఇదే తొలిసారి. శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీ.. రికీ పాంటింగ్ కోచింగ్.. కుర్రాళ్ల ఫియర్‌లెస్ గేమ్.. పంజాబ్‌కు విజయాలను అందించాయి. టేబుల్ టాపర్‌గా నిలిచిన ఆర్‌సీబీ జట్టు కొన్నిలోపాలు ఉన్నాయి. వాటిని పంజాబ్ సరిదిద్దుకునే ప్రయత్నం చేయనుంది. ఈ క్రమంలోనే ఐపీఎల్ 2026 మినీ వేలానికి ముందు ఓ ఐదుగురు ఆటగాళ్లను వదిలేయనుంది.ఐపీఎల్ 2025 మెగా వేలంలో గ్లేన్ మ్యాక్స్‌వెల్‌ను పంజాబ్ కింగ్స్ రూ. 4.20 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. కానీ అతను మాత్రం తీవ్రంగా నిరాశపరిచాడు. 7 మ్యాచ్‌లు ఆడి 8 సగటుతో 48 పరుగులే చేసి తుది జట్టులో చోటు కోల్పోయాడు. బౌలింగ్‌లో 13 ఓవర్లు వేసి 8.46 ఎకానమీతో 4 వికెట్లు తీసాడు. బెంచ్‌పై ఖాళీగా కూర్చోలేక గాయం సాకుగా చూపించి సీజన్ మధ్యలోనే వెనుదిరిగాడు. పంజాబ్ కింగ్స్‌కు భారంగా మారిన మ్యాక్స్‌వెల్‌ను వదిలేసి అతని స్థానంలో మరో స్పిన్ ఆల్‌రౌండర్‌ను ఆర్‌సీబీ తీసుకునే ఛాన్స్ ఉంది.

2. గ్జేవియర్ బార్ట్‌లెట్

ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ అయిన గ్జేవియర్ బార్ట్‌లెట్‌ను పంజాబ్ కింగ్ రూ. 80 లక్షలకు కొనుగోలు చేసింది. అతను 4 మ్యాచ్‌లు ఆడి 9.60 ఎకానమీతో 2 వికెట్లు మాత్రమే తీసాడు. మెరుగైన ప్రదర్శన చేయకపోవడంతో తుది జట్టులో చోటు కోల్పోయాడు. ఈ క్రమంలోనే అతన్ని వదిలేసి ఐపీఎల్ 2026 మినీ వేలంలో మరో పేసర్‌ను పంజాబ్ కింగ్స్ తీసుకునే ఛాన్స్ ఉంది.

3. యశ్ ఠాకూర్

భారత అనామక బౌలర్ యశ్ ఠాకూర్‌ను రూ. 1.60 కోట్ల భారీ ధరకు పంజాబ్ కింగ్స్ కొనుగోలు చేయగా.. అతను రెండు మ్యాచ్‌లు ఆడి 12.15 ఎకానమీతో ఒక్క వికెట్ మాత్రమే తీసాడు. అతను పంజాబ్ కింగ్స్ ప్లెయింగ్ ఎలెవన్ కాంబినేషన్‌లో సెట్ అవ్వలేదు. ఈ క్రమంలోనే అతన్ని వదిలేసి మరో పేసర్‌ను వేలంలో కొనుగోలు చేసే అవకాశం ఉంది.

4. మిచెల్ ఓవెన్

ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ మిచెల్ ఓవెన్‌ను రూ.3 కోట్లకు కొనుగోలు చేసిన పంజాబ్ కింగ్స్.. ఒకే ఒక్క మ్యాచ్‌లు అవకాశం కల్పించింది. కానీ అతనికి బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. ఆ తర్వాత పూర్తిగా పక్కనపెట్టేసంది. పంజాబ్‌కు మిచెల్ ఓవెన్ సేవలు అవసరం లేదు. ఈ క్రమంలోనే అతన్ని వదిలేసి మరో ఆటగాడిని తీసుకునే ఛాన్స్ ఉంది.

5. లాకీ ఫెర్గూసన్

ఐపీఎల్ 2025 మెగా వేలంలో లాకీ ఫెర్గూసన్‌ను పంజాబ్ కింగ్స్ రూ. 2 కోట్లకు కొనుగోలు చేసింది. అతను 4 మ్యాచ్‌లు ఆడి 9.18 ఎకానమీతో 5 వికెట్లు పడగొట్టాడు. కానీ ఆ తర్వాత అతను గాయంతో జట్టుకు దూరమయ్యాడు. లాకీ ఫెర్గూసన్ మెరుగైన ప్రదర్శన చేసినా.. ఫిట్‌నెస్ సమస్యలతో అతన్ని వదిలేయాని పంజాబ్ కింగ్స్ భావిస్తోంది.

## ఆ దొంగ వల్లే పంజాబ్ కింగ్స్‌కు ఓటమి: యోగ్‌రాజ్ సింగ్

పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌పై టీమిండియా మాజీ క్రికెటర్, యువరాజ్ సింగ్ తండ్రి యోగ్ రాజ్ సింగ్ ఘాటైన విమర్శలు చేశాడు. శ్రేయస్ అయ్యర్ ఓ క్రిమినల్ అంటూ మండిపడ్డాడు. అతని వల్లే పంజాబ్ కింగ్స్ ఓటమిపాలైందని అసహనం వ్యక్తం చేశాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీతో జరిగిన ఫైనల్లో పంజాబ్ కింగ్స్ 6 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. దాంతో 11 ఏళ్ల తర్వాత ఫైనల్ చేరిన పంజాబ్ కింగ్స్‌కు మరోసారి నిరాశే ఎదురైంది.191 పరుగుల లక్ష్యచేధనలో శ్రేయస్ అయ్యర్(1) తీవ్రంగా నిరాశపర్చాడు. దాంతో శశాంక్ సింగ్ హాఫ్ సెంచరీతో రాణించినా ఫలితం లేకపోయింది. శ్రేయస్ అయ్యర్ బాధ్యతాయుతంగా ఆడి ఉంటే పంజాబ్ విజయం సాధించేదని యోగ్‌రాజ్ సింగ్ అభిప్రాయపడ్డాడు. శ్రేయస్ అయ్యర్ తర్వాత రాణించే ఆటగాళ్లు లేరని తెలిపాడు. భారత్‌లో యువరాజ్ సింగ్, ధోనీలను మించిన గొప్ప ఫినిషర్లు లేరని చెప్పుకొచ్చాడు.'ఫైనల్ మ్యాచ్‌లో ఒకే ఒక్క క్రిమినల్ ఉన్నాడు. అది పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్.అతను ఎప్పుడు ఆడినా పంజాబ్ కింగ్స్ గెలిచింది. అతని తర్వాత రాణించే ఆటగాళ్లు ఎవరూ లేరు. ఆట కంటే ఎవరూ గొప్పవారు కాదు. భారత్‌లో ఇద్దరే గొప్ప ఫినిషర్లు ఉన్నారు. ధోని, యువరాజ్ సింగ్ మాత్రమే ఈ దేశంలో గొప్ప ఫినిషర్లు. ఈ ఇద్దరి గెలుపు శాతం 92. యువరాజ్ సింగ్ గెలుపు శాతం 98. యువరాజ్ సింగ్ 72 మ్యాచ్‌లను ఒంటిచేత్తో గెలిపించాడు.ఈ విజయాలనే అతన్ని గొప్ప ఆటగాడిగా నిలబెట్టాయి.శ్రేయస్ అయ్యర్ ఒకటి చెప్పు.. నువ్వే పంజాబ్ కింగ్స్‌ను ఫైనల్‌కు తీసుకెళ్లావ్. నువ్వు మెరుగైన ప్రదర్శన చేసినప్పుడల్లా జట్టు గెలిచింది. ఫైనల్లో విరాట్ కోహ్లీ 40 పరుగులే చేశాడు. కానీ అవి 80 పరుగులుగా మారాయి. ఒక్కడి వల్లే పంజాబ్ ఓడింది. ఆ ఒక్కడు శ్రేయస్ అయ్యర్. నాకు కోపం ఎక్కువ. నిన్న ఏం జరిగిందనేది ఎవరూ చూడరు. రేపు ఏం జరుగుతుందో ఎవరికి తెలియదు. కానీ ఈ రోజు ఏం జరుగుతుందో అదే చర్చనీయాంశమవుతుంది.'అని ఓ న్యూస్ ఏజెన్సీతో యోగ్‌రాజ్ అన్నాడు

## దేశంలో సామాన్యుడి ప్రాణాలకు విలువ లేదా..? తొక్కిసలాట ఘటనపై హర్ష్ గోయెంకా పోస్ట్



ఆర్‌సీబీ విజయోత్సవ సంబురంలో తొక్కిసలాట జరిగిన 11 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ ఘటనకు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరే కారణమని, ముందు జాగత్తగా తగిన ఏర్పాట్లు చేయడంలో ప్రభుత్వం విఫలమైందంటూ విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఈ ఘటనపై పలువురు తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తొక్కిసలాట ఘటనపై ప్రముఖ వ్యాపారవేత్త హర్ష్ గోయెంకా (ఊజీతీబష్ట్ర ఉనీవనిఎజీ) స్పందించారు. గతంలో చోటు చేసుకున్న మేజర్ తొక్కిసలాట ఘటనలను ప్రస్తావిస్తూ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. మన దేశంలో సామాన్యుడి ప్రాణాలకు విలువ లేదా..? అంటూ ప్రశ్నించారు.'ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో తొక్కిసలాట. కుంభమేళాలో తొక్కిసలాట. బెంగళూరు ఐపీఎల్ విజయోత్సవంలో తొక్కిసలాట. ఆయా ఘటనల్లో డజన్ల కొద్దీ ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. కానీ, ఇంతవరకూ ఎవరూ బాధ్యత తీసుకోలేదు. రాజీనామాలూ లేవు. జవాబుదారీతనం లేదు. పాఠాలూ నేర్చుకోలేదు. భారతదేశంలో సామాన్యుడి జీవితం అమూల్యమైనది కాదా..? విలువలేదా..? వారి ప్రాణం విలువ ఒక కప్పు చాయ్ కంటే చౌకగా మారింది..! ఇలాంటి ఘటనల తర్వాత అంతా యథావిధిగా సాగుతోంది. ఏమీ మారట్లేదు' అంటూ ఎక్స్ పోస్టులో రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌కు హృదయం ముక్కలైన ఎమోజీని జత చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ తీవ్ర చర్చనీయాంశమవుతోంది.పద్దెనిమిదేండ్ల నిరీక్షణ తర్వాత ఐపీఎల్ టైటిల్‌ని రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ( జట్టు గెలుచుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జట్టును సత్కరించేందుకు కాంగ్రెస్ సారథ్యంలోని కర్ణాటక ప్రభుత్వం బుధవారం నగరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తీవ్ర విషాదాంతమైంది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వెలుపల తొక్కిసలాట ( జరిగి 11 మంది మరణించారు. సుమారు 50 మంది గాయపడ్డారు.ఈ ఘటనకు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరే కారణమని, ముందు జాగత్తగా తగిన ఏర్పాట్లు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని బీజేపీ ఆరోపించింది. కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమాన్ని వీక్షించేందుకు భారీ స్థాయిలో క్రికెట్ అభిమానులు తరలివచ్చారు. పాసులు, టికెట్లు ఉన్న వారినే లోపలకు అనుమతించాల్సి ఉన్నప్పటికీ తమ ఆర్‌సీబీ హీరోలను చూసేందుకు పెద్ద సంఖ్యలో అభిమానులు తరలిరావడంతో స్టేడియం ప్రాంగణం ఇసుకేస్తే రాలనంతగా కిక్కిరిసిపోయింది. ఈ క్రమంలో అక్కడ తొక్కిసలాట చోటు చేసుకుంది.

## తొక్కిసలాట మృతులకు ఆర్థిక సాయం.. కీలక ప్రకటన చేసిన ఆర్‌సీబీ




బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట ఘటన నేపథ్యంలో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు యాజమాన్యం కీలక నిర్ణయం తీసుకుంది. మృతి చెందిన బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు నష్ట పరిహారం ప్రకటించింది. ఒక్కో బాధిత కుటుంబానికి రూ.10 లక్షలు ఇవ్వనున్నట్లు ప్రకటించింది. అదేవిధంగా గాయపడిన వారి సహాయార్థం ఆర్‌సీబీ కేర్స్ పేరిట ఫండ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపింది.'నిన్న బెంగళూరులో జరిగిన దురదృష్టకర ఘటన ఆర్‌సీబీ కుటుంబానికి తీవ్ర బాధను కలిగించింది. ఈ దుర్ఘటనలో మృతి చెందిన 11 మంది కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10 లక్షల ఆర్థిక సాయం అందిస్తాం. అంతేకాదు, గాయపడిన అభిమానులను ఆదుకునేందుకు ఆర్‌సీబీ కేర్స్ పేరిట ఫండ్ ఏర్పాటు చేస్తాం' అని ఆర్‌సీబీ యాజమాన్యం ఓ ప్రకటనలో తెలిపింది. కాగా, తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున నష్టపరిహారం అందచేస్తామని కర్ణాటక ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. క్షతగాత్రులకు ఉచితంగా వైద్యం అందజేయనున్నట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి బుధవారం వెల్లడించారు.పద్దెనిమిదేండ్ల నిరీక్షణ తర్వాత ఐపీఎల్ టైటిల్‌ని గెలుచుకున్న రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టును సత్కరించేందుకు కాంగ్రెస్ సారథ్యంలోని కర్ణాటక ప్రభుత్వం బుధవారం నగరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తీవ్ర విషాదాంతమైన విషయం తెలిసిందే. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వెలుపల తొక్కిసలాట (బబిజీఎజూవటవ) జరిగి 11 మంది మరణించగా, సుమారు 50 మంది గాయపడ్డారు.ఈ ఘటనకు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరే కారణమని, ముందు జాగత్తగా తగిన ఏర్పాట్లు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని బీజేపీ ఆరోపించింది. కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమాన్ని వీక్షించేందుకు భారీ స్థాయిలో క్రికెట్ అభిమానులు తరలివచ్చారు. పాసులు, టికెట్లు ఉన్న వారినే లోపలకు అనుమతించాల్సి ఉన్నప్పటికీ తమ ఆర్‌సీబీ హీరోలను చూసేందుకు పెద్ద సంఖ్యలో అభిమానులు తరలిరావడంతో స్టేడియం ప్రాంగణం ఇసుకేస్తే రాలనంతగా కిక్కిరిసిపోయింది. ఈ క్రమంలో అక్కడ తొక్కిసలాట చోటు చేసుకుంది.

## భారత్‌తో తొలి టెస్టుకు జట్టును ప్రకటించిన ఇంగ్లాండ్




టీమిండియాతో జరగనున్న ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో తొలి టెస్ట్ కోసం ఇంగ్లాండ్ తమ జట్టును ప్రకటించింది. గురువారం బెన్ స్టోక్స్ సారథ్యంలో 14 మంది సభ్యుల జట్టును వెల్లడించింది. ఫాస్ట్ బౌలర్ గస్ అట్కిన్సన్‌కు విశ్రాంతినిచ్చారు. గత నెలలో జింబాబ్వేతో జరిగిన ఏకైక టెస్ట్ మ్యాచ్‌లో తొడ కండరాల గాయంతో బాధపడ్డాడు. మొదటి ఇన్నింగ్స్‌లో ఆరు ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేసిన తర్వాత అతను వాకౌట్ చేశాడు. జూన్ 20 నుండి లీడ్స్‌లోని హెడింగ్లీలో భారత్-ఇంగ్లండ్ జట్ల మధ్య తొలి టెస్టు మ్యాచ్ జరగనుంది.ఇంగ్లాండ్ జట్టు:బెన్ స్టోక్స్ (కెప్టెన్), షోయబ్ బషీర్, జాకబ్ బెథెల్, హ్యారీ బ్రూక్, బ్రైడన్ కార్స్, సామ్ కుక్, జాక్ క్రాలీ, బెన్ డకెట్, జేమీ ఒవర్టన్, ఓలీ పోప్, జో రూట్, జేమీ స్మిత్, జోష్ టంగ్, క్రిస్ వోక్స్.

## చిన్నస్వామి స్టేడియం తొక్కిసలాట ఘటనపై స్పందించిన అనుష్క, సచిన్, కమల్

బెంగళూరు: చిన్నస్వామి స్టేడియంలో జరిగిన తొక్కిసలాటలో 11 మంది మృతి చెందారు. 18 సంవత్సరాల తరువాత ఐపిఎల్ కప్ సాధించడంతో ఆర్‌సిబి జట్టు ఘనంగా విజయోత్సవాలు నిర్వహించడంతో చిన్నస్వామి స్టేడియంలో తొక్కిసలాట జరగింది. ఈ



ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోగా 33 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై పలువురు క్రికెటర్లు, సినీ ప్రముఖులుగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నటుడు కమల్ హాసన్, మాజీ టీమిండియా ఆటగాడు సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ సతీమణి అనుష్క శర్మ సోషల్ మీడియాలో విచారం వ్యక్తం చేశారు. చిన్న స్వామి స్టేడియంలో జరిగిన ఘటన తన హృదయాన్ని ముక్కలు చేసిందని నటి అనుష్క శర్మ బాధను వ్యక్తం చేశారు.ఈ దుర్ఘటన మాటలకందని విషాదం అని సచిన్ తెలిపారు. బాధిత కుటుంబాలకు సంతాపం తెలియజేస్తున్నామని, ఇలాంటి మృతుల కుటుంబాలకు భగవంతుడు మనోధైర్యం ఇవ్వాలని సచిన్ తెలిపారు. ఆర్‌సిబి జట్టు ఘనంగా నిర్వహించిన విజయోత్సవాలలో జరిగిన సంఘటన హృదయ విదారకరమైందని నటుడు కమల్ హాసన్ తెలిపారు. ఇలాంటి సమయంలో బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నామని కమల్ పేర్కొన్నారు.

## చరిత్ర సృష్టించిన నొవాక్ జకోవిచ్..!

సెర్బియా టెన్నిస్ స్టార్ నొవాక్ జకోవిచ్ చరిత్ర సృష్టించాడు. ప్రతిష్టాత్మక ఫ్రెంచ్ ఓపెన్ 2025 టోర్నీలో సెమీఫైనల్ చేరి ఈ ఘనత సాధించిన అతి పెద్ద వయస్కుడిగా నిలిచాడు. బుధవారం జరిగిన పురుషుల క్వార్టర్ ఫైనల్లో 38 ఏళ్ల వయసున్న నొవాక్ జకోవిచ్ 4-6, 6-3, 6-2, 6-4తో ప్రపంచ మూడో ర్యాంకర్ అయిన అలెగ్జాండర్ జ్వెరెవ్(జర్మనీ)ని ఓడించాడు. ఈ విజయంతో జకోవిచ్ ఫ్రెంచ్ ఓపెన్‌లో 100 విజయాలు పూర్తి చేసుకున్నాడు. రఫెల్ నాథల్ తర్వాత ఆ ఘనత సాధించిన రెండో ఆటగాడిగా జకోవిచ్ నిలిచాడు. అంతేకాకుండా జకోవిచ్‌కు ఇది 51వ గ్రాండ్ స్లామ్ సెమీఫైనల్. ఇది ఒక కొత్త రికార్డు.మూడు గంటల పాటు హోరాహోరీగా సాగిన ఈ మ్యాచ్‌లో జకోవిచ్ ఆరంభంలో ఇబ్బంది పడ్డాడు. తొలి సెట్‌లో పూర్తి ఆధిపత్యం చెలాయించిన జ్వెరెవ్ 6-4తో సొంతం చేసుకున్నాడు. మొదటి సెట్ కోల్పోయిన తర్వాత జకోవిచ్ తన ఆటను మెరుగుపర్చుకున్నాడు. అద్భుతమైన డ్రాప్ షాట్స్, బలమైన డిఫెన్స్‌తో జ్వెరెవ్‌ను ఇబ్బంది పెట్టాడు. జకోవిచ్ తన అనుభవాన్ని ఉపయోగించి మ్యాచ్‌పై పట్టు సాధించాడు. కీలక సమయాల్లో బ్రేక్ పాయింట్లను మార్చుకోవడంలో విజయం సాధించాడు.ఈ మ్యాచ్‌లో జకోవిచ్ 6 ఏఎస్‌లతో పాటు 42 విన్నర్లు కొట్టాడు. 29 తప్పిదాలు చేసిన జకోవిచ్.. 35 డ్రాప్ షాట్స్ ఆడి 121 పాయింట్స్ సొంతం చేసుకున్నాడు. మరోవైపు జ్వెరెవ్ 4 ఏస్‌లు, 38 విన్నర్స్ కొట్టాడు. 44 అనవసర తప్పిదాలు చేసిన జ్వెరెవ్.. 12 డ్రాప్ షాట్స్ మాత్రమే ఆడి 101 పాయింట్స్ సాధించాడు.

# ఆటపాటలతో మానసిక వికాసం

పబ్‌జీ గేమ్‌ను ఆడుతూ, దానికి బానిసలుగా మారి, చావ్ఞను కొనితెచ్చుకుంటున్నారు చాలామంది. ఇది వరకు స్కూల్స్‌లో కనీసం ఒక గంట పి.టి అవర్ ఉండేది. ఆ సమయంలో ఎవరికి నచ్చిన ఆటలు వారు ఆడుకునేవారు. ఇప్పుడు ఆ ఛాన్స్ కూడా స్కూళ్లలో లేదు. సరే ఇంటికి వచ్చాక ఆడుకుందామంటే ట్యూషన్స్, డాన్స్ క్లాసులకు వెళ్లి వచ్చేసరికి భోజనం చేసే సమయం అవ్ఞతుంది. ఆ సమయంలో ఆడుకునే ఆలోచన, శక్తి, ఉత్సాహం పిల్లలకు ఉన్నా ఆడించే మనసు పెద్దలకు ఉండటం లేదు. బయటకు పంపించరు కూడా. ఆడుకోవడానికి వచ్చిన పిల్లలను తిట్టే తల్లిదండ్రులు కూడా ఉన్నారు. పిల్లలకు వేసవి సెలవ్ఞలు ముగించుకుని స్కూళ్లకు వెళ్తున్నారు. మళ్లీ బడిగంటలు మోగాయి. కొందరు పిల్లలు ఇష్టంగా స్కూలుకు వెళ్తుంటే, మరికొందరు ఏడుస్తూ వెళ్లనని మారం చేస్తూ, తల్లిదండ్రులకు మూడుచెరువ్ఞల నీటిని తాగిస్తున్నారు. స్కూల్ అనగానే ఆటపాటలు బంద్ అనుకుంటారు. కానీ సాయంకాలం ఒక గంటసేపైనా పిల్లలు ఆడుకునేందుకు తల్లిదండ్రులు ఇష్టపడుతున్నారు. ఎందుకంటే క్రీడలు పిల్లల మానసికవికాసానికి దోహదం చేస్తుంది. స్కూల్లో, ఇంటిఆవరణంలో ఒక గంటసేపు అయినా ఆడుకోవడం మంచిదని నిపుణులు అంటున్నారు. గ్రామాల్లోని పిల్లలు కొంతవరకు ఆడుకుంటున్నారు. కానీ పట్టణాలు, నగరాల్లోని విద్యార్థులు, పిల్లలు పెద్దగా కనిపించడం లేదు. కారణం వారు గ్యాడ్జెట్లు, కేఫ్‌లలో తమ సమయాన్ని గడుపుతున్నారు. ఆన్‌లైన్ గేమ్స్‌లతో నాలుగుగోడల మధ్యే ఎక్కువ సమయాన్ని గడుపుతున్నారు. తల్లిదండ్రులు కూడా ఉద్యోగాలు వెళ్లడం, పిల్లల్ని బయటికి వెళ్లనీయకుండా, ఇంటిపట్టునే సురక్షితంగా ఉండేందుకు కంప్యూటర్లు, టీవిలు, ఆన్‌లైన్ గేమ్స్‌లతో గడపమని చెబుతున్నారు. దీంతో వారు ప్లేగ్రౌండ్‌కు వెళ్లి, శారీరకంగా శ్రమపడుతూ, ఆడుకునేందుకు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. అందుకే గ్రామాల్లోని పిల్లలతో పోల్చుకుంటే, పట్టణాల్లోని పిల్లలకు ఊబకాయం వస్తున్నది. క్రీడలు పిల్లల మానసిక వికాసానికి దోహదం చేస్తుంది. బాల్యం అమూల్యమైన వరం. తిరిగిరాని వసంతం. అందుకే అంటారు పసితనం-పసందైన వయస్సు అని. మనం కొన్నేళ్ల క్రితంలోకి వెళ్లిపోతే చిన్నతనపు జ్ఞాపకాలెన్నెన్నో కళ్లముందు ప్రత్యక్షమవ్ఞతాయి. బడి నుండి రాగానే పుస్తకాల సంచిని పక్కన పెట్టేసి?చుట్టుపక్కల పిల్లలతో ఆటల్లో మునిగిపోయేవాళ్లం. అమ్మమ్మలో, బామ్మలో, మరి అమ్మలో ఇక చాలు ఇంటికెళ్లండి పిల్లలు అంటూ నేస్తాలను సాగనంపి మనల్ని ఇళ్లకి ఈడ్చుకెళ్లేవారు. తాడాట, ఉప్పలకుప్ప, తొక్కుడు బిళ్ల, ఏడుపెంకులాట ఇలా ఏ ఆటవస్తువ్ఞలు అవసరం లేకుండా చుట్టూ ఉన్న పరిసరాలలో మనకు దొరికిన వాటితో ఆడుకునేవాళ్లం. ఇది కాకుండా పండగలకు ప్రత్యేకమైన ఆటలుండేవి. సంక్రాంతి గొబ్బిళ్లో?గొబ్బిళ్లు అంటూ గొబ్బెమ్మల చుట్టూ ఆడిపాడేవాళ్లం. ఇక దసరాకి ఇంటింటికి వెళ్లి వసంతం జిమ్ముతూ పప్పుబెల్లాలు పెట్టమని అల్లరిచేసేవాళ్లం. ఇక అట్లతద్దికి చెప్పనక్కర్లేదు. ఉయ్యాలూగడం, దాగుడుమూతలు, బొమ్మలపెళ్లిళ్లు చేసి బుజబుజ రేకుల పిల్లుంది అంటూ ఆడపెళ్లివారమంటూ చిందులేసేవారం. ఇక నీడపట్టున కూర్చుని ఆడమంటే చింతగింజలు, వామనగుంటలు, వైకుంఠపాళి, అష్టాచెమ్మా ఇవన్నీ మధురానుభూతులు. ఇక ఇప్పటిరోజుల్లోకి వస్తే మన పిల్లలకు ఈ ఆటలాడే సమయం లేదు సరికదా. ఇలాంటి ఆటల ముచ్చట్లు చెప్పుదామన్నా వారికి వినే తీరిక కూడా లేదు. వ్యక్తిత్వ, మానసిక వికాసాలకు ఆటలు తోడ్పడతాయి అని చెపుతూనే విద్యాసంస్థలు కూడా ఈ పోటీకి దీటుగా పిల్లల్ని తీర్చిదిద్దే క్రమంలో ఆ భర్తీని పూరించలేకపోతున్నాయి.



పబ్‌జీ గేమ్‌ను ఆడుతూ, దానికి బానిసలుగా మారి, చావ్ఞను కొనితెచ్చుకుంటున్నారు చాలామంది. ఇది వరకు స్కూల్స్‌లో కనీసం ఒక గంట పి.టి అవర్ ఉండేది. ఆ సమయంలో ఎవరికి నచ్చిన ఆటలు వారు ఆడుకునేవారు. ఇప్పుడు ఆ ఛాన్స్ కూడా స్కూళ్లలో లేదు. సరే ఇంటికి వచ్చాక ఆడుకుందామంటే ట్యూషన్స్, డాన్స్ క్లాసులకు వెళ్లి వచ్చేసరికి భోజనం చేసే సమయం అవ్ఞతుంది. ఆ సమయంలో ఆడుకునే ఆలోచన, శక్తి, ఉత్సాహం పిల్లలకు ఉన్నా ఆడించే మనసు పెద్దలకు ఉండటం లేదు. బయటకు పంపించరు కూడా. ఆడుకోవడానికి వచ్చిన పిల్లలను తిట్టే తల్లిదండ్రులు కూడా ఉన్నారు. కాని రోజులో కనీసం ఒక అరగంట అయినా వారు ఆడుకుంటుంటే వారి మానసిక వికాసం బాగా అభివృద్ధి చెందుతున్నదని మనోవికాసనిపుణులు అంటున్నారు. దీన్ని నమ్మి కొన్ని అపార్టుమెంట్లో కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లలను రోజూ ఓ గంట ఖచ్చితంగా ఆటలకి పంపాలని నిర్ణయించుకుని, ఆవిధంగా పంపుతున్నారు. ఇలా ప్రతి తల్లితండ్రులు ఆలోచిస్తే పిల్లల మానసిక వికాసం బాగుంటుంది. ఆటలు ఆడడం వల్ల టీమ్ మేనేజ్‌మెంట్, షేరింగ్, కలిసిమెలిసి ఉండటం లాంటివి వారికి చాలా విషయాలు తెలుస్తాయి. ఒక గంట ఆడుకుని వచ్చి, కాస్త ఫ్రెష్ అయ్యి చదువ్ఞకు కూర్చుంటే ఎసైన్‌మెంట్స్ తొందరగా పూర్తిచేసున్నారు పిల్లలు అని కొంతమంది తెలిపారు. అదే ఆటలు వద్దు అంటే? ఆ టైము చదువ్ఞకు కేటాయించరు సరికదా?కంప్యూటర్ గేమ్‌లు, టివిషోల ముందు కూర్చోవడం కాసేపటి తరువాత టీవి, కంప్యూటర్ ఆఫ్ చెయ్యమంటే వారు విసుగ్గా, కోపంగా, హైపర్‌గా మారడం మేం గ్రహించామని కూడా కొంతమంది తల్లితండ్రులు చెబుతున్నారు. ఆటలాడి వచ్చాక ఉల్లాసంగా మెదడు కూడా చాలా చురుగ్గా పనిచేస్తుంది. శారీరక అలసట ఆరోగ్యానికి మంచిది. ఇప్పటి పిల్లల్లో చిన్నతనంలో వచ్చే ఊబకాయ శరీరాన్ని కూడా తగ్గిస్తుంది. కొద్దిగా సమయపాలన ఉండి, సానుకూలంగా ఆలోచించి, క్రమబద్ధీకరించుట ద్వారా ఎంత సిలబస్, ప్రాజెక్టులు ఉన్నా, ఓ గంట ఆటలకి కేటాయించి వారిని ఆ దిశగా ప్రోత్సహించాలి. నేటి బాలలని రేపటి శక్తివంతమైన, ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడం ప్రతి తల్లితండ్రుల బాధ్యత. అందుకే మీ పిల్లల్ని మీ అపార్టుమెంట్ కార్‌పార్కింగ్‌ల చుట్టూనో, దగ్గరలోని పార్కులోనో, ఖాళీ స్థలాలలోనే ఆడుకోవడానికి వెడతామంటే, వద్దనకండి. చక్కగా తీరిక చిక్కితే మీరూ ఒక బ్యాటు పట్టుకునో, సైకిల్ తొక్కుతూనో వారితో కొంత సేపు గడిపి అలా బాల్యం లోకి తొంగి చూసి మురిసి పోండి. మరి మీ అందరూ ఆటలకి సిద్ధమే నా! రండి పిల్లల్ని ఆడనిద్దాం. భావిత రాలకు ఆరోగ్య సమాజాన్ని అందిద్దాం.

# మహిళలకు ఇబ్బంది లేకుండా..

మమతకు కొత్తగా పెళ్లై అత్తింటికి వెళ్లింది. అది ఒక గ్రామం. ఇంట్లో మరుగుదొడ్డి అవకాశం లేదు. దీంతో ఆమెకు బయటకు వెళ్లాలంటే అదోలా అనిపించేది. ఎప్పుడూ ఆమె ఆవిధంగా వెళ్లలేదు. దీంతో ఆమెకు అత్తింట్లో ఉండాలంటేనే అయిష్టత పెరగసాగింది. ఇదే విషయం పుట్టింటికి చెప్పింది. మమత తల్లిదండ్రులే కాస్త డబ్బు సాయం చేసి, అత్తింట్లో మరుగుదొడ్డిని నిర్మించారు. ఇది ఆమె సాధించిన విజయం. ఆడవారికి

బాత్‌రూమ్‌లు లేవనో, మరుగుదొడ్లు చాలవనో ఏ రాజకీయవేత్త దృష్టికో తీసుకెళ్తే ఒకటో,రెండో సామూహిక మరుగుదొడ్లు మంజూరు చేశామని చెప్పేసి దానికో భారీఎత్తున శంకుస్థాపన కార్యక్రమాలు శిలాఫలకాలకు కొబ్బరి కాయలు కొట్టడాలు షరామామూలే. అవి పూర్తయ్యాయో లేదో. పూర్తయితే మహిళలకు సౌకర్యంగా ఉన్నాయో లేదో రోజువారీ శుభ్రతా నిర్వహణ జరుగుతుందో లేదో అని పరకాయించేవారే ఉండరు. ఆ మహిళల్లో మాత్రం ప్రభుత్వ నిర్వాకానికి సిగ్గుపడి మళ్లీ నోరెత్తరు. దేశమంతటా ఇదే పరిస్థితి. మహిళలకు, బాలికలు చెప్పుకోలేని సమస్యలెన్నో ఉంటాయి. వాటి గురించి ఆలోచించి ఉద్యమించే మహిళా సంఘాలూ తక్కువే. ఇటీవల ఓ సర్వేలో పాఠశాలకు కెళ్లే బాలికలకు నాప్‌కిన్స్ అంటే తెలియవని వెల్లడైంది. కానీ ప్రభుత్వ ఉత్తర్వులు చూస్తే ఏటా సకాలంలో బాలికలకు నాప్‌కిన్‌లు అందిస్తున్నట్లే ఉత్తర్వులుంటాయి. అమలు సంగతి, ఆచరణ సంగతి ఆ లోగుట్టు పెరుమాళ్ల కెరుకే. ఇక గ్రామీణ ప్రాంతాలలో మరుగుదొడ్లు లేక మహిళలు ఎన్ని ఇబ్బందులు పడ్తున్నారో ఇల్లు దాటి రోడ్ల మీదకు



రావాలంటే ఎంత సిగ్గుపడుతున్నారో ఊహించుకుంటే ఏమాత్రం అర్థంకాని విషయం కాదు. తీరా మరుగుదొడ్ల కెళ్తే అక్కడ భద్రతా సమస్య. నమోదవ్ఞతున్న అత్యాచారాల్లో కొన్ని మహిళలు మరుగుదొడ్లకు వెళుతున్నపుడే అని చదువ్ఞతుంటే సభ్యసమాజం సిగ్గుతో తలదించు కోవాల్సిందే. ఈసారి అక్కడ అత్యధిక మహిళలు ఎన్నిక కావడంతో తమ తొలియత్నంగా మహిళలకు మరుగుదొడ్ల సౌకర్యంపై శంఖం పూరించారు.

# ప్రేమలోనే భక్తి ఉంది

నూనె తలకు రాసుకొని సీసాకు మూతపెట్టడం మరచిపోతూ ఉంటారు కొందరు. స్నానాల గదికి వెళ్లే ముందు లైట్ వేసుకొని, తిరిగి వచ్చిన తరువాత స్విచ్‌ఆఫ్ చేయటం మరిచిపోతారు మరికొందరు. ఇక, కళ్ళజోళ్లు మరిచిపోయేవారు, చేతిగుడ్డలు పడేసుకొనే వారైతే లెక్కకు అందని సంఖ్యలో ఉంటారు. రోజూ ఇలా జరుగుతూ ఉండినా, అప్పటికి అదే క్రొత్త అన్నట్లు ఉంటుంది. ఇది అలవాటు సృష్టించిన దుస్థితియో, లేదా అయోమయం కల్పించిన పరిస్థితియో అనేది వేరే విషయం. కాని, మనకే నచ్చని ఈ విషయం నుండి విడిపడటానికి చాలాకాలం పడుతుంది. సామాన్య విషయాలే ఇలా ఉన్నాయి. ఒక్క క్షణాన ఎవరో వచ్చి "తత్వమసి నీవే బ్రహ్మము అనగానే జీవత్వము జారిపోతుందా? ఆంతర్యం నుండి పారిపోతుందా? ఇదేమన్నా గారడివిద్యనా? చాలాకాలం ఒక గాడిలో పడి ప్రయాణం చేస్తేగాని భ్రమ తొలగదు. ప్రేమ కలగదు. బహుకాల సంస్కారాలు, బహుకాల సాధనల వల్లనే పోతాయి. నీవ్ఞ బ్రహ్మమే. ప్రతిబంధకాలు ఎవరివి? నీవ్ఞ సృష్టించుకున్నవే. వాటిని అలాగే ఉంచుకొని, బ్రహ్మంగా ఊరేగాలంటే సాధ్యమా? ఆలోచన ఒక్కటే సరి పోదు. ఆచరణ కూడా ఉండాలి. బహిరంగ సాధనతో పాటు అంతరంగ సాధన కూడా సాగుతూ ఉండాలి. "నాకు అంతా తెలుస్తూనే ఉంది. శాస్త్రం అర్థం అవ్ఞతూనే ఉంది. కాని మనస్సు భగవంతుని మీద క్షణం నిలవటం లేదు. ప్రతిక్షణం పరుగులే ఇవీ ఫిర్యాదులు. మనస్సు పరుగులెత్తుతూ ఉంది అనేది వాస్తవమే. కాని, మనస్సు భగవంతునికి దూరంగా పరుగులెత్తుతూ ఉంది అనేది సత్యం కాదు. ఎంత దూరం పరుగులెత్తినా మనస్సు చైతన్యానికి దూరంగా పరుగులెత్తలేదు. చైతన్యం ఎవరో కాదు. భగవంతుడే. అనంతుడైన భగవంతునికి మనస్సు దూరంగా వెళ్లలేదు అనే సత్యం వంటపడితేనే శాస్త్ర అర్థమయిందని నిశ్చయం. ఇంత సుస్పష్టంగా, స్వచ్ఛంగా కనిపిస్తున్న సత్యం నిజజీవితంలోకి, నిత్య జీవితంలోకి రావటం ఎంత దుర్లభంగా ఉందో చూశారా? పామరులు సరే, శాస్త్రాధ్యయనం చేసిన పండితులూ అలాగే అంటున్నారు. సాధకులు అలాగే మాట్లాడుతున్నారు. సన్యాసులు కూడా అలాగే ఆలోచిస్తున్నారు. రోజూ అలవాటుగా మరచిపోయే విషయాల్లాగా, పరమాత్మను స్మరిస్తూనే ఉన్నాం. విస్మరిస్తూనే ఉన్నాం. అనాదిగా అంటిపెట్టుకొని వస్తున్న అనాచారాలు క్షణాల్లో పండుటాకులు రాలినట్లు రాలవ్ఞ. దూదిముక్కల్లా దురదృష్టాలు గాలిలోకి ఎగిరిపోవ్ఞ. క్షణక్షణాన్ని వినియోగించుకోవాలి. ప్రతిక్షణాన్ని పవిత్రంగా కాపాడు కోవాలి. బాహ్యంలో ఏది జరుగుతున్నా ఆంతర్యంలో స్మరణ సాగుతూ ఉండాలి. ఇష్టాయిష్టాలను ప్రక్కన పెట్టాలి. ధర్మాధర్మాలను అర్థం చేసుకొంటూ నడక సాగించాలి. నీకు ఇష్టమైనదని అధర్మాన్ని చేయకూడదు. నీకు అయిష్టమని ధర్మాన్ని త్యజించకూడదు. యుద్ధం భయంకరమే. అయినా అందులో ధర్మం ప్రవేశించి ఉ సిద్ధపడు అన్నాడు శ్రీకృష్ణుడు. యుద్ధం కురుక్షేత్రానికే పరిమితం కాదు.

# మెరిసే చర్మకాంతి కోసం

సౌందర్యాన్ని నిర్వచించినపుడు చర్మకాంతి ముందు వరుసలోనే ఉంటుంది. మెరుపులీనే చర్మం చూసే కళ్లను ఆకట్టుకుంటుంది. అంతేకాదు, వయసుని చెప్పే శారీరక లక్షణాల్లో కూడా చర్మానిదే ప్రథమస్థానం. యవ్వనవంతమైన చర్మం ఉన్నవారు తక్కువ వయసున్న వారిలా కనిపించడం అందరికీ తెలిసిన విషయమే. వయసు పెరుగుతున్న కొద్దీ చర్మకాంతి తగ్గుతుండటం సహజమే. పెదవుల పక్కన, కళ్ల దగ్గర, మెడమీద కనిపించే ముడతలు పెరుగు తున్న వయసుని చెబుతుంటాయి. ప్రత్యేకంగా వయసు కారణంగా చర్మంలో వచ్చే ఇలాంటి మార్పులను నిరోధించేందుకు ఆయా వయసులకు తగ్గ అవసరాలను బట్టి సౌందర్య ఉత్పత్తులు నేడు మార్కెట్‌లో దొరుకుతున్నాయి- అవేమిటో తెలుసుకుందాం. ఇలా వివిధ వయసుల్లో వచ్చే చర్మసమస్యలు నివారించేందుకు మూడు రకాలుగా సౌందర్య ఉత్పత్తులు దొరుకుతున్నాయి. ఒక రకంగా



చెప్పాలంటే అనారోగ్యానికి వాడే మందుల్లా ఇవి పెరిగే వయసు తెచ్చే మార్పుల నుంచి చర్మాన్ని రక్షించేందుకు ప్రత్యేకంగా రూపొందించబడినవి. చర్మానికి సంబంధించిన పలు సమస్యల కోసం దొరికే ఎన్నో సౌందర్యసాధనాలు మనకు తెలుసు. అయితే అన్ని సౌందర్య సాధనాలు అంద రికీ ఒకేలా పనిచేయకపోవచ్చు. అందుకే చర్మతీరుని, రంగుని బట్టి వాడేందుకు వివిధ క్రీములు లోషన్లను ఆయా ఉత్పత్తిదారులు తయారుచేసి వినియోగదారులను ఆకర్షిస్తున్నారు. ఇదే తరహాలో ఇపుడు మరొక ప్రత్యేక పద్ధతిలో సౌందర్య సాధనాలు తయారవుతున్నాయి. వయసుల్లో తేడాలను బట్టి వచ్చే చర్మమార్పులను ఇవి తగ్గించగలుగుతాయి. ఒక రకంగా చెప్పాలంటే అనారోగ్యానికి వాడే మందుల్లా ఇవి పెరిగే వయసు తెచ్చే మార్పుల నుంచి చర్మాన్ని రక్షించేందుకు ప్రత్యేకంగా రూపొందిం చబడినవి. 30 ఏళ్ల లోపు మహిళల చర్మం సున్నితంగా ఉంటుంది. 30 ఏళ్లు దాటితే మొ హంలో వయసు పెరు గుతున్న చిహ్నాలు కన బడుతుంటాయి. నిదానంగా ముడతలు ప్రారంభమవుతాయి. చర్మం తీరుని బట్టి ఇవి కొందరిలో మరింత ఎక్కువగా ఉంటాయి. ఇక 50 ఏళ్ల వయసు దాటితే చర్మంలో మృతకణాలు, పిగ్మం టేష న్ మొదలైన సమస్య లు మొదలవుతాయి. సౌందర్య ఉత్పత్తులు దొరుకుతున్నాయి. సమయం లేని వారు వీటిని వాడవచ్చు.

# క్లెన్సర్ల వాడకంలో జాగ్రత్తలు


ఏ క్రీమ్ అప్లయి చేయాలన్నా ముందు ఫేస్‌వాష్ చేసుకుని అప్లయి చేస్తాం. అంతేకాదు ఎక్కడికైనా వెళ్లి ఇంటికి రాగానే ముఖం కడుక్కుంటాం. చికాకుగా వ్ఞంటుంది. కనుక రిలాక్స్ అవడానికి వాష్ చేస్తాం. అలానే వాష్ చేయకుండా ఉంటే ముఖం నల్లమరకలు పడేలా కనిపిస్తుంది. అలా నల్లబడ్డాక బ్యూటీపార్లర్స్, క్రీములు చకచకా వాడేసి మరలా మామూలుగా ఉంటే ప్రయోజనం ఏమి ఉండదు. బైటకెళ్లి రాగానే ఎక్కడున్నా ఫేస్‌వాష్‌ను



మరచిపోవద్దు. ఇంట్లో అయితే వాష్‌బేసిన్ పక్కనే సబ్బు కూడా ఉంచండి. నాసిరకం సోప్ వాడకూడదు. ముఖం కడుక్కున్నప్పుడు టవల్‌తో రుద్దేయకుండా అద్దుతూ తుడుచుకోండి. క్లెన్సర్‌లు ఉపయోగించేవారు మంచి కంపెనీవే వాడండి. కనీసం ప్రతిరోజు ముఖం మూడు, నాలుగు నుండి సోప్ క్లెన్సర్‌లు ఉపయోగించటం వల్ల చర్మరక్షణకు, సౌందర్యానికి మంచిది. మంచి క్లెన్సర్ చర్మాన్ని మృదువుగా ఉంచటంతో పాటు మంట లాంటివి కలిగించదు. పొడిచర్మం గలవారికి క్రీమ్‌లాంటి క్లెన్సర్ కావాలి. పొడిచర్మం కలిగిన వారు నీటిలో కరిగిపోయే క్లెన్సర్ వాడటం మంచిది. వాష్ క్లాత్ బ్యాక్టీరియా కేంద్రంగా మారి పరోక్షంగా మొటిమలు తెప్పించేలా చేయగలవ్ఞ అందుచేత జాగ్రత్త వహించాలి. అనవసరమైన సువాసనలు, నూనెలు కలిగి ఉండే క్లెన్సర్‌లు, క్రీములు కొనకండి. క్లెన్సర్ ఉపయోగించిన తరువాత చర్మం అయిల్‌గా గాని, పొడిగా గాని, పొరగా ఉన్నట్లుగాని అనిపించ కూడదు. బ్యూటీపార్లర్‌లో వాడే మాయిశ్చ రైజర్స్ కొన్నిరకాల రసాయనాలతో తయారుచేస్తారు. బ్యూటీషియన్స్‌కి ఏవి మంచివో, ఏవి హానిచేస్తాయో తెలుసు కాబట్టి సరైన నిర్ణయం తీసుకుంటారు. నీటికొరత కలిగించి మిమ్మల్ని మీ అందాన్ని డిస్ట్రబ్ చేసే సోడా, టీ, కాఫీ వంటి కెఫిన్ మోతాదు గల పానీయాలు మీ చర్మంపై చెడు ప్రభా వాన్ని చూపుతాయి. వీటివల్ల శరీరంలో నీటి పరిమాణం కరిగిపోతుంది.

# ఆధ్యాత్మికత వాస్తవరూపం ఏమిటి?


ఆధ్యాత్మిక ఉద్యమం 1936-1937 సంఎఎలోనే చాలా కొద్దిమంది సభ్యులతో సత్సంగంగా ఆరంభమై సర్వ ఆత్మలను ఒక దగ్గరకు చేర్చింది. నిరాఖారు జ్యోతిబిందు స్వరూపుడైన పరమాత్మ శివబాబా ఆజ్ఞానుసారం పరమపిత బ్రహ్మబాబా దీనిని ఆరంభించారని చెబుతారు. ప్రజాపిత బ్రహ్మబాబా పూర్వం దేశానికి స్వతంత్ర్యంరాని రోజులవి. భారతావని విదేశీ దాస్య సృంఖలాల విముక్తి కోసం ఉదృ తంగా ఉద్యమిస్తున్న రోజులవి. వైడూర్యాలు వ్యాపారం చేస్తూ కోట్లకు పడగలెత్తిన వ్యాపారి. వ్యాపారం పట్ల ఎంత శ్రద్ధాశక్తులు ఉన్నాయో, భక్తి విశ్వాసాలు, ఆచార సాంప్రదా యాలపట్ల, పూజాది కార్యక్రమా లపట్ల విశేష శ్రద్ధ కనబరిచేవారట. సకల అష్టఐశ్వరాలు, పంచభక్ష పర మాన్నాలు తినగలిగే స్థాయి అయినా కేవలం సాత్విక జీవనాన్ని అలవ రుచుకున్న సాధుశీల. నిరాడంబరుడు. బ్రహ్మబాబా అని అంటారు. 60వ ఒడిలో బడ్డ బ్రహ్మబాబాకు పరమపిత పరమాత్మ శివ్ఞని ద్వారా అలౌకిక సాక్షాత్కారం లభించింది. ఆ సమయంలోనే భూతకాలంనాడు జరిగిన వినాశనంతోపాటు, భవిష్యత్, వర్తమాన కాలాదులను తన దివ్యజ్ఞాన నేత్రం ద్వారా చూడగలిగిన రాజర్షి బ్రహ్మ బాబా రాబోయే ప్రపంచం యొక్క రూపురేఖలు చూసినట్లు చెప్తారు నూతనయుగం ఆరంభానికి ముందే ఒక వినూత్న ఆధ్యాత్మిక ఉద్యమానికి శ్రీకారంచుట్టారు. ఎవరి ద్వారా ఐతే ఒకవర్గం బంధికా బడి, చిక్కుకున్నదో, వారి విముక్తి కోసమే వారిలో ఉన్న ఆత్మశక్తిని జాగృతం చేసేందుకు, యోగ విద్యద్వారా రాజయోగాన్నిలో శిక్షణ నిచ్చేందుకు సిద్ధం చేశారు. యోగం ద్వారా సిద్ధించే ఫలాన్ని తొలుత మాతలకు, కన్యలకు, చిన్నారులకు, వెనకబడ్డ వారికి, సంపన్నవర్గాలకు సైతం సరళతరమైన సాధన ప్రక్రియను అందించిన కృషీవలులు బ్రహ్మబాబా. ఈ క్రమంలో నూతన ప్రపంచమంటే సత్యయుగమని అది ప్రేమ, పవిత్రలతో కూడిన ప్రపంచమని అంటారు. ఈ ప్రపంచాన్ని ఆవిష్కరించేందుకు తన సరస్వాన్ని త్యాగం చేశారని అంటారు. ఉద్యమం ఆరంభించిన తొలినాళ్ళలోనే సవాళ్ళను ఎదుర్కోక తప్పలేదు. సవాళ్ళను ఎదుర్కొనేందుకు సంసిద్ధుడైన పరమపిత బ్రహ్మ అహింస ద్వారానే సమర్ధవంతంగా ఎదుర్కోవాలని నిర్ణయించారు. తద్వార దివ్యజ్ఞానాన్ని దివ్యత్వాన్ని పొందారు. అది అసాధారణం అద్భుతం, అద్వితీయ, అనిర్వచనీయమని అది మాటలకు అందని దివ్య అనుభూతిగా వర్ణిస్తారు బ్రహ్మకుమారీలు. అధ్యాత్మిక విప్లవానికి ఆధారం ఆధ్యాత్మకత ఆత్మసంబంధమైన అంశాలను విశ్లేషించడం ఆత్మికరసంబంధమైన, మౌలిక సూత్రాలద్వారా మాత్రమే ప్రపంచానికి ప్రేమభావన వసుదైక కుటుంబ భావనను ప్రపంచ మానవాళికి అందించిన ఆధ్యాత్మికవేత్త ప్రజాపిత బ్రహ్మ ఈశ్వరీయ విశ్వవిద్యాలయ స్థాపన జరిగిందని విశ్లేషకుల అభిప్రాయం. ఆధ్యాత్మికత, ఆత్మికభావన అన్న పదాలు భారతదేశానికి కొత్తకాదు. వాస్తవానికి ఆధ్యాత్మికత వాస్తవరూపం ఏమిటి? వ్యక్తిమనసు, మాటకర్మ, తనువ్ఞ, ధనం. శ్వాస సమయం, శక్తిద్వారా మార్చే ప్రతిఫ లాన్ని వ్యక్తికి, వ్యవస్థను సమాజాన్ని కళ్యాణకారకం కాగలదన్నది బ్రహ్మబాబా ప్రగాఢమైన విశ్వాసం. ఉదా:- మొత్తం శరీరంపై దృష్టిపెట్టనిదే సమస్యను తెలుసుకోలేం. సమస్యను తెలుసుకోకుండా వైద్యం చేయడం సాధ్యమా? సమస్య మూలాన్ని కనుక్కున్నప్పుడే, సమస్యా త్మకభాగాన్ని తొలగించగలం, అతికించ గలం. సాధ్యంకా నపుడు విడిచిపెట్టడం తప్ప మరోమార్గం లేదు. ప్రజాపిత బ్రహ్మబాబా ప్రపంచంలోని ప్రతి ఒకవ్యక్తిలో సంపూ ర్ణమైన శాంతిని పవిత్రతను పావనమైన ఉన్నతమైన సద్గుణాలతో కూడిన వ్యక్తిత్వాన్ని పెంపొందించేందుకు తాను ఒక అద్భుతమైన మానవీయమూర్తిగా చేసిన కృషి శ్లాఘనీయం. సవ్యమైన ఈశ్వరీయజ్ఞానం, సహజరాజయోగాన్ని పునర్జీవింప చేయడం ద్వారా కామ, క్రోధ, లోభ, మోహ అహంకారం వంటి వికారాలను ఇంద్రియ నిగ్రహంద్వారా జయించే సులభమైన మార్గం తెలియచేశారు. స్వరాజ్యానికి అధికారులుగా రాజధిరాజులుగా తీర్చిదిద్ది విశ్వమానవాళిని మేల్కొల్పిన రాజర్షి. ఆధ్యాత్మిక విప్లవం యొక్క విత్తనం బాల్యంనుండే చేయగలరు అన్నదే ప్రజాపిత బ్రహ్మబాబా విశ్వాసం. ప్రపంచంలో ఎందరో ధర్మమూర్తులు




# బాబోయ్ ఏంటి ఈ స్పీడ్... 'ఓజీ'ని చుట్టేశారా?



పవన్ కళ్యాణ్ 2024 ఎన్నికల ముందు రాజకీయ సమీకరణాల కోసం, జనసేన పార్టీని బలోపేతం చేయడం కోసం ఏడాదికి పైగా సినిమాల షూటింగ్స్‌కు దూరంగా ఉన్నాడు. ఎన్నికల్లో గెలిచి ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న నేపథ్యంలో దాదాపు ఏడాది పాటు షూటింగ్స్‌కు దూరంగా ఉన్నాడు. మొత్తంగా రెండేళ్లుగా వాయిదా పడుతూ వస్తున్న హరి హర వీరమల్లు, ఓజీ సినిమాల షూటింగ్స్‌ను ఎట్టకేలకు ముగించేందుకు పవన్ నడుం భిగించాడు. ఎప్పుడు డేట్లు ఇచ్చాడో ఏమో కానీ ఇటీవలే వీరమల్లు సినిమా షూటింగ్ పూర్తి అయింది అంటూ చిత్ర యూనిట్ సభ్యులు ప్రకటించారు. ఈ నెలలో సినిమాను విడుదల చేసేందుకు డేట్ కూడా ఫిక్స్ చేశారు. వీఎఫ్ఎక్స్ వర్క్ ఆలస్యం కారణంగా సినిమాను ఈ నెలలో విడుదల చేయడం లేదు. వచ్చే నెలలో పవన్ కళ్యాణ్ వీరమల్లు సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇదే సమయంలో పవన్ ఓజీ సినిమాకు సంబంధించిన సర్‌ప్రైజింగ్ విషయం మీడియా సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతోంది. చిత్ర యూనిట్ సభ్యుల నుంచి అందుతున్న అనధికారిక సమాచారం ప్రకారం ఓజీ సినిమా షూటింగ్ ముగింపు దశకు వచ్చింది. గత నెలలో ముంబైలో జరిగిన కీలక షెడ్యూల్‌తో సినిమా మెజార్టీ పార్ట్ షూటింగ్‌ను ముగించిన దర్శకుడు సాహో సుజీత్ మరో షెడ్యూల్‌తో మొత్తం పూర్తి చేయబోతున్నాడు అంటూ ఇండస్ట్రీ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. ఏపీలో ఓజీ సినిమాకు సబంధించిన చివరి షెడ్యూల్‌ను ప్లాన్ చేశారు. వారం నుంచి పది రోజుల పాటు సాగే ఆ షెడ్యూల్‌తో మొత్తం షూటింగ్ పూర్తి కానుందట. సాహో సినిమాను చాలా ఏళ్ల పాటు తీసిన సుజీత్ ఓజీ సినిమాను మాత్రం ఇంత తక్కువ సమయంలోనే ముగించడం విడ్డూరంగా ఉంది అంటూ అంతా కూడా ముక్కున వేలు వేసుకుంటున్నారు. వీరమల్లు సినిమా షూటింగ్ పూర్తి అయింది అంటూ అధికారిక ప్రకటన వచ్చిన సమయంలో చాలా మంది షూటింగ్‌ను చుట్టేశారా... సీరియస్‌గా ఇతర సినిమాల మాదిరిగా చేశారా అంటూ అనుమానాలు వ్యక్తం చేశారు. ఇప్పుడు ఓజీ విషయంలోనూ చాలా మంది అదే అభిప్రాయంను వ్యక్తం చేస్తున్నారు. సాహో వంటి యాక్షన్ సినిమాను ప్రేక్షకులకు అందించిన సుజీత్ తో పవన్ కళ్యాణ్ సినిమా అనగానే అంచనాలు భారీగా పెరిగాయి. అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా దర్శకుడు సుజీత్ ఈ సినిమాను చేయాలని భావించాడు. కానీ పవన్ కళ్యాణ్ డేట్ల సర్దుబాటు విషయంలో తలెత్తిన ఇబ్బందుల కారణంగా సుజీత్ రాజీ పడుతూ రావాల్సి వచ్చిందని తెలుస్తోంది. అందుకే చాలా సన్నివేశాలు రాజీ పడుతూ, సింగిల్ టేక్‌కి ఓకే చెప్పి షూటింగ్ ముగింపు దశకు తీసుకు వచ్చి ఉంటాడు అంటూ చాలా మంది సోషల్ మీడియా జనాలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇలా సినిమాల షూటింగ్స్‌ను చుట్టేస్తే సినిమాలను జనాలు చూస్తారా.. అసలు సినిమాలకు బిజినెస్ అయ్యేనా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పవన్ ఫ్యాన్స్ మాత్రం ఈ రెండు సినిమాల కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.



# గ్లింప్స్ తోనే ట్రేడ్ వర్గాల్లో మంచి డిమాండ్

కలర్ ఫోటో, బేబీ లాంటి కల్ట్ సినిమాలతో మంచి పేరు తెచ్చుకున్న బ్లాక్ బస్టర్ నిర్మాత, డైరెక్టర్ సాయి రాజేష్, ఇప్పుడు ఓ కొత్త ప్రాజెక్టు కోసం ప్రముఖ నిర్మాత ఎస్కెఎన్‌తో జతకట్టాడు. వీరిద్దరూ కలిసి రీసెంట్ గా ఓ సినిమాను అనౌన్స్ చేశారు. కిరణ్ అబ్బవరం హీరోగా, శ్రీ గౌరీ ప్రియ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన టైటిల్, గ్లింప్స్ రీసెంట్ గానే రిలీజయ్యాయి. చెన్నై లవ్ స్టోరీ టైటిల్ తో రూపొందనున్న ఈ సినిమా గ్లింప్స్ తోనే ఆడియన్స్ ను బాగా ఎట్రాక్ట్ చేసింది. చెన్నై లవ్ స్టోరీ అనౌన్స్‌మెంట్, దాని కాన్సెప్ట్ మరియు మణిశర్మ సౌండ్ ట్రాక్ వల్ల చెన్నై లవ్ స్టోరీ అందరినీ ఆకట్టుకుంది. ఇంకా చెప్పాలంటే ఈ సినిమాను మణిశర్మ మ్యూజిక్ చాలా ప్లస్. ఆయన తన మ్యూజిక్ తో ఎంతోమంది ఫ్యాన్స్ ను సంపాదించుకున్నారు. మెలోడీ బ్రహ్మగా పిలవబడే మణిశర్మకు బాగా ఆయనకెంతో ఇష్టమైన లవ్ స్టోరీకి మ్యూజిక్ అందిస్తుండటంతో చెన్నై లవ్ స్టోరీ తప్పకుండా చార్ట్ బస్టర్ ఆల్బమ్ అవుతుందని అందరూ ఆశిస్తున్నారు. బేబీ లాంటి బ్లాక్ బస్టర్ సినిమాతో సాయి రాజేష్, ఎస్కెఎన్ మరో కల్ట్ కథ కోసం తొందర పడకుండా రెండేళ్ల పాటూ మంచి కథ కోసం వెయిట్ చేసి ఇప్పుడు దాన్ని పట్టాలెక్కిస్తున్నారు. చెన్నై లవ్ స్టోరీ గ్లింప్స్ చూస్తుంటే బేబీ టీమ్ నుంచి ఇప్పుడు మరో బ్లాక్ బస్టర్ రాబోతున్న ఫీలింగే వస్తోంది. రీసెంట్ గా రిలీజైన గ్లింప్స్ సోషల్ మీడియాలో వైరల్ అవడంతో పాటూ సినిమాపై అంచనాలను కూడా బాగా పెంచేసింది. దానికి తోడు, సాయి రాజేష్, ఎస్కెఎన్ కాంబినేషన్ కు బాక్సాఫీస్ వద్ద కూడా మంచి డిమాండ్ ఉండటంతో ఈ సినిమాపై ట్రేడ్ వర్గాల్లో కూడా మంచి ఆసక్తి నెలకొంది.


# రీరిలీజ్ కు రెడీ అయిన మరో టాలీవుడ్ క్లాసిక్




ఇప్పుడు టాలీవుడ్ లో రీరిలీజుల ట్రెండ్ విపరీతంగా పెరిగిపోయింది. కేవలం హిట్టు సినిమాలను మాత్రమే కాకుండా ఓ మాదిరిగా నిలిచిన సినిమాలను కూడా రీరిలీజ్ చేసి రచ్చ చేస్తున్నారు. తెలుగులో ఇప్పటికే పలు సినిమాలు రీరిలీజ్ అవగా, వాటిలో కొన్ని సినిమాలు రికార్డులు కూడా సృష్టించాయి. రీరిలీజై టాప్ కలెక్షన్లు వసూలు చేసిన సినిమాగా పవన్ కళ్యాణ్ గబ్బర్ సింగ్ టాప్ లో ఉంది. అయితే ఇప్పుడు టాలీవుడ్ లో మరో సినిమా రీరిలీజ్ కు రెడీ అయింది. పదమూడేళ్ల కిందట రిలీజై టాలీవుడ్ అండర్ రేటెడ్ క్లాసిక్ హిట్స్ లో ఒకటిగా నిలిచిన అందాల రాక్షసి సినిమా ఇప్పుడు రీరిలీజ్ కు సిద్ధమవుతోంది. హను రాఘవపూడి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో నవీన్ చంద్ర, రాహుల్ రవీంద్రన్, లావణ్య త్రిపాఠి ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ సినిమా తెలుగు ఆడియన్స్ గుండెల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. అయితే ఈ సినిమా రిలీజ్ అయిన టైమ్ లో థియేటర్లలో పెద్దగా ఆదరణ దక్కించుకోలేదు కానీ ఆ తర్వాత మాత్రం క్లాసిక్ గా మారింది. ఈ సినిమాతోనే లావణ్య త్రిపాఠి హీరోయిన్ గా టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. అందాల రాక్షసి సినిమాను జూన్ 13న రీరిలీజ్ చేయబోతున్నట్టు మేకర్స్ తెలిపారు. భిన్నమైన లవ్ స్టోరీ, లోతైన ఎమోషన్స్ తో ఆడియన్స్ మనసులో నిలిచిపోయేలా డైరెక్టర్ హను రాఘవపూడి ఈ సినిమాను తెరకెక్కించాడు. ఈ సినిమాకు రధన్ మ్యూజిక్ అందించగా, ఈ సినిమాలోని పాటలన్నీ సూపర్‌హిట్ నిలిచాయి. అప్పట్లో థియేటర్లలో పెద్దగా ఆకట్టుకోలేకపోయిన అందాల రాక్షసి ఈ సారి రీరిలీజ్ తో ఎలాంటి రెస్పాన్స్ ను అందుకుంటుందో చూడాలి.

# 'వీరమల్లు' రిలీజ్ డేట్.. ఓటీటీ సంస్థ

పవన్ కళ్యాణ్ లేటెస్ట్ మూవీ హరిహర వీరమల్లు విడుదల మరోసారి వాయిదా పడుతుందని కొద్ది రోజులుగా టాక్ వినిపిస్తున్న విషయం తెలిసిందే. జూన్ 12వ తేదీన రిలీజ్ చేస్తామని ఇప్పటికే ప్రకటించినా.. అది జరిగేలా లేదు. దీంతో పవన్ ఫ్యాన్స్ కాస్త నిరాశ వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే చాలా లేట్ అయిందని కామెంట్స్ పెడుతున్నారు. అయితే పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ లో జాప్యం కావడం వల్లే సినిమా ఇప్పుడు వాయిదా పడిందని క్లియర్ గా తెలుస్తోంది. కానీ ఓటీటీ డీల్ విషయంలో అమెజాన్ ప్రైమ్ వీడియో ఏం చేస్తుందనేది ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఎందుకంటే అమెజాన్ ప్రైమ్.. హరిహర వీరమల్లు డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను భారీ ధరకు సొంతం చేసుకుంది. ఓటీటీ డీల్ ఫిక్స్ అయ్యాకనే.. వీరమల్లు మేకర్స్ విడుదల తేదీని అనౌన్స్ చేశారు.




ఇప్పుడు వాయిదా వేస్తే అమెజాన్ ప్రైమ్ వీడియో అదే డీల్ ను కొనసాగిస్తుందని చెప్పలేం. ఎందుకంటే రిలీజ్ స్లాట్స్ ను చూసుకునే డీల్ ఫిక్స్ చేస్తాయి ఓటీటీలు. అయితే నిర్మాత ఏ ఎం రత్నం.. అమెజాన్ ప్రైమ్ నిర్వాహకులతో ఇటీవల చర్చించినట్లు తెలుస్తోంది. వీరమల్లు రిలీజ్ విషయంపై మాట్లాడుకున్నారట. సమావేశంలో ఏం డిస్కస్ చేసుకున్నారో తెలియదు కానీ.. విడుదల తేదీపై ఓ నిర్ణయానికి వచ్చేశారని టాక్. జూలై 4వ తేదీ లేదా జూలై 18వ తేదీల్లో ఒకటి డేట్ ను ఫైనల్ చేయనున్నారని సమాచారం. ఈ నేపథ్యంలో నిర్మాత రత్నం.. మరికొద్ది గంటల్లో ప్రెస్ మీట్ పెట్టనున్నారట. ప్రెస్ మీట్ లో వీరమల్లు మూవీ గురించి మాట్లాడి.. కొత్త రిలీజ్ తేదీని రత్నం ప్రకటిస్తారని తెలుస్తోంది. మొత్తానికి ఈరోజు విడుదలపై క్లారిటీ రానుందని సమాచారం.



# 'పెద్ది అప్డేట్... నైట్ జాయిన్ అయిన చరణ్

రామ్ చరణ్ ఈ ఏడాది ఆరంభంలో సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు గేమ్ ఛేంజర్ సినిమాతో వచ్చిన విషయం తెల్సిందే. గేమ్ ఛేంజర్ సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశ పరచినా కూడా మెగా ఫ్యాన్స్ అంతా చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమా 'పెద్ది'. ఈ సినిమాను బుచ్చిబాబు తెరకెక్కిస్తున్నాడు. సుకుమార్ శిష్యుడు అయిన బుచ్చిబాబు మొదటి సినిమా ఉప్పెనతో సెన్సేషన్ క్రియేట్ చేశాడు. గురువుకు తగ్గ శిష్యుడు అనిపించుకున్న బుచ్చిబాబు ఉప్పెన సినిమా తో వంద కోట్లకు పైగా వసూళ్లను సాధించిన విషయం తెల్సిందే. ఉప్పెన సినిమాతో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకున్న బుచ్చిబాబు ప్రస్తుతం పెద్ది సినిమాను భారీ అంచనాల నడుమ రూపొందిస్తున్నాడు. 'పెద్ది' సినిమా నుంచి ఇప్పటికే వచ్చిన గ్లిమ్స్ అంచనాలు భారీగా పెంచాయి. సినిమా ఎప్పుడు వస్తుందా అని అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇటీవల సినిమాను 2026 మార్చిలో విడుదల చేస్తామని అధికారికంగా ప్రకటించారు. సినిమా విడుదల తేదీకి ఇంకా చాలా సమయం ఉన్నప్పటికీ ఏ మాత్రం ఆలస్యం చేయకుండా బ్యాక్ టు బ్యాక్ షెడ్యూల్స్ చేస్తున్నారు. మొన్నటి వరకు ఒక షెడ్యూల్ జరిగిన విషయం తెల్సిందే. ఆ షెడ్యూల్ పూర్తి చేసుకున్న మేకర్స్ వారం గ్యాప్ తో మరో భారీ షెడ్యూల్‌కి రెడీ అయ్యారు. ఈసారి నైట్ ఎఫెక్ట్‌లో షూటింగ్ జరుగుతుంది. గత నైట్ నుంచి రామ్ చరణ్ సైతం పెద్ది షూటింగ్‌లో జాయిన్ అయ్యాడని తెలుస్తోంది. పెద్ది సినిమాను పీరియాడిక్ డ్రామాగా రూపొందిస్తున్నారు. అప్పటి పరిస్థితులను కళ్లకు కట్టినట్లుగా చూపించడం కోసం భారీగా ఖర్చు చేసి సెట్టింగ్ వేయిస్తున్నారు. ప్రతి ఒక్కటీ అప్పటి సాంస్కృతి సాంప్రదాయాలను చూపించే విధంగా ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. రామ్ చరణ్ సూపర్ హిట్ మూవీ రంగస్థలంలో ఎలా అయితే రఫ్ లుక్‌లో, మాస్ లుక్‌లో కనిపించాడో అలాగే ఈ సినిమాలోనూ కనిపించబోతున్నాడు. పల్లెటూరుకు చెందిన క్రీడాకారుడిగా రామ్ చరణ్ కనిపించబోతున్నాడు. ఆ ఆట.. ఈ ఆట అని కాకుండా అన్ని ఆటలను రామ్ చరణ్ ఈ సినిమాలో ఆడుతాడని తెలుస్తోంది. రామ్ చరణ్ లుక్ ఆకట్టుకుంది. ఈ సినిమాలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న విషయం తెల్సిందే. మొదటి షెడ్యూల్‌లో కొన్ని రోజుల పాటు షూటింగ్‌లో పాల్గొన్న జాన్వీ కపూర్ తిరిగి ఈ షెడ్యూల్‌లో పాల్గొంటున్నట్లు తెలుస్తోంది. నైట్ షెడ్యూల్‌లో రామ్ చరణ్, జాన్వీ కపూర్‌లపై కీలక సన్నివేశాలు చిత్రీకరించబోతున్నారు. అంతే కాకుండా ఒక యాక్షన్ సన్నివేశాన్ని కూడా ఈ షెడ్యూల్‌లోనే చిత్రీకరిస్తారు అని తెలుస్తోంది. సినిమాలోని పాటలను అతి త్వరలోనే షూట్ చేయబోతున్నారు. ఇప్పటికే రెండు మూడు పాటలు ట్యూన్ చేశారని, త్వరలోనే ఆ పాటల చిత్రీకరణ కూడా ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నాయని సమాచారం అందుతోంది. సినిమాను వచ్చే సమ్మర్‌లో సినిమా విడుదల చేయడం కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి.






Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**